సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
సోమవారం,23 సెప్టెంబర్ 2024


Scan me !

## స్వర్ణాంధ్ర-2047 సాధనలో
# మీరూ భాగస్వామ్యం అవ్వండి

**- క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేసి, మీ అభిప్రాయాన్ని తెలియచేయండి - కలెక్టర్ పి.ప్రశాంతి**

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** స్వర్ణాంధ్ర 2047 కోసం ప్రజలు, విజ్ఞులు, విభిన్న రంగాల్లో విశిష్ట ప్రతిభ చూపే వ్యక్తులు, సంస్థల తరపున ప్రతినిధులు, విద్యార్థినీ విద్యార్థులు తమ అమూల్యమైన సూచనలు సలహాలు ఇవ్వడం ద్వారా స్వర్ణాంధ్ర సాధనలో పాలుపంచుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదివారం ఒక ప్రకటనలో పిలుపు ఇచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒక మహోన్నత లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అన్నీ విధాలుగా అభివృద్ధి చేసే విధానం లో ప్రజల నుంచి అభిప్రాయ సేకరణ చేపట్టడం జరిగిందన్నారు. అందులో తూర్పు గోదావరి జిల్లా లోని అన్ని వర్గాలకి చెందిన వారు స్వచ్ఛందంగా పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు కలెక్టర్ ప్రశాంతి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన క్యూ ఆర్ కోడ్ ను స్కాన్ చేసి, మీ పేరు, ఫోన్ నెంబర్, ఈ మెయిల్, ఇతర వివరాలు పొందు పరచాల్సి ఉందన్నారు. మీ మొబైల్ కి వొచ్చే ఓటిపి నమోదు చేసి, ప్రశ్నావళిలో ఇచ్చిన ప్రతిపాదన లని మీ ఐచ్ఛికం లేదా మీ అభిప్రాయాన్ని తెలియజేయగలరు. పూర్తిగా ప్రశ్నావళి పూర్తి చేసిన తదుపరి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఫోటోతో కూడిన సర్టిఫికేట్ జారీ చెయ్యడం జరుగుతుంది.. వాటిని డౌన్లోడ్ చేసుకుని ఉచితంగా పొందవచ్చునని తెలియ చేశారు.

# సత్యదేవా అపచారం అపచారం..!

- ప్రసాదంలో నెయ్యి సరఫరా ఎవరిది..?
- సిఫార్స్ చేసిన ఆవైసిపి నేత ఎవరు?
- ఎమ్మెల్యే ఆరోపణల్లో వాస్తవం ఎంత..?





**కాకినాడ,మేజర్న్యూస్ప్రతినిధి :** తిరుమలలడ్డు వివాదం చల్లారలేదు.తిరుమల లడ్డులో జంతు కళేబరాల కొవ్వు వాడారని సాక్షాత్తు ముఖ్యమంత్రి ఆరోపణ చేశారు.దేశంలో తిరుమల లడ్డు తర్వాత అంతటి ప్రాధాన్యత ఉన్న మరో ప్రసాదం కాకినాడ జిల్లాలో ఉంది. అదే పత్తిపాడు నియోజకవర్గ పరిధిలోని అన్నవరం శ్రీ సత్యనారాయణ స్వామివారి ప్రసాదం.అన్నవరంలో స్వామివారి దర్శనం, వ్రతం చేసుకోవడం, ప్రసాదం తీసుకోవడం ఈ మూడు ప్రాధాన్యత కలిగినవి. సత్యదేవుని ప్రసాదం అంటే జనాలు చెవి కోసుకుంటారు. ఎవరికైనా పని చేయించుకునేందుకు స్వామివారి ప్రసాదాన్ని ఇస్తారు. గతంలో స్వామివారి ప్రసాదం వారం రోజులు పాటు నిల్వ ఉండేది. ఇప్పుడు రెండు రోజులకే వాసన వస్తోంది. తిరుమలలో వాడుతున్న నెయ్యిపై ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో పత్తిపాడు ఎంఎల్ఏ వరుపుల సత్యప్రభ అన్నవరం ఆలయాన్నిసందర్శించారు.నెయ్యి సరఫరాదారునిపై అనుమానాలు వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో అన్నవరంలో అసలు ఏం జరుగుతోంది తెలుసుకుందాం..

సత్యనారాయణ స్వామివారికి అత్యంత ప్రీతికరమైనది గోధుమ రవ్వ ప్రసాదం. ఇళ్లలో వ్రతాలు చేసుకున్నప్పుడు కూడా గోధుమ రవ్వతో ప్రసాదం చేస్తారు. అంటే దేవుడిపై భక్తి లేని వారు కూడా ఆ ప్రసాదం కావాలనిఅడుగుతారు.గోధుమనూక,పంచదార,నెయ్యికేవలం ఈమూడు పదార్థాలు ఉపయోగించి ప్రసాదాన్ని తయారు చేస్తారు. స్వామివారి ఆలయంలో రామాలయం ఎదురుగా పోటు ఉంది.ఆ పోటులో ప్రసాదం తయారవుతుంది. ఏడాదికి రెండు లక్షల కేజీల నేతిని వినియోగి స్తున్నారు. అయితే గతంలో రెండు మూడు పెద్ద సంస్థలు నేతిని సరఫరా చేసేవి. టెండర్లు పిలిచేవారు. కానీ గత వైసిపి హయంలో వీటిని పక్కన పెట్టేసారు.ఓ వైసిపి నేత సిఫార్సు మేరకు ఓ వ్యక్తికి నేతి సరఫరా కాంట్రాక్ట్ ఇచ్చారు. ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడినప్పుడు ఆరు నెలలకు ఒకసారి కాంట్రాక్టర్ ను మార్చాలి. కానీ ఇక్కడ మార్చలేదని ఆరోపించారు. ఇది పరిశీలిస్తే ఖచ్చితంగా నేతిలో తేడా ఉంది అని ఎవరైనా చెప్పేస్తారు. గతంలో ఓసారి ఆవు నేతి దుకాణాలపై తునిలో దాడులు చేస్తే అందులో జంతు కళేబరాల ఆనవాళ్లు కనబడ్డాయి. సామర్లకోటలో కూడా ఇలాగే జరిగింది.అన్నవరానికి సమీపంలోనే రెండు చోట్ల నేతి కల్తిని అధికారులుగుర్తించారు. కానీ వైసీపీ నాయకుడు చెప్పిన వ్యక్తికి ఈ నేతిని సరఫరా చేసే కాంట్రాక్ట్ అప్పగించారు. ఆ వ్యక్తికి ఇలాంటి వ్యాపారం ఉందా అంటే అది ఏమీ లేదు. ఆయన వేరే చోట కొని వీరికి సరఫరా చేస్తున్నారు. ఇది పెద్ద గోల్మాల్ వ్యవహారం అని అన్నవరంలో పనిచేసే అధికారులేఅంగీకరిస్తున్నారు.కానీ అన్నవరం దేవస్థానంలో గతంలో పనిచేస్తున్న ఈఓలు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ప్రస్తుత ఈవో రామచంద్ర మోహన్ తెలుగుదేశం ప్రభుత్వంకు సన్నిహితులు. చంద్రబాబు సామాజికవర్గానికి చెందినవారు. ఈయన వచ్చిన తర్వాత అన్నవరం బాగుపడు తుందని అందరూ భావించారు. కానీ ఆయనకు ఇక్కడ పనిచేయడం ఇష్టం లేదు. అన్నవరం దేవస్థానం ఈఓ పోస్టు జాయింట్ కమిషనర్ కేడర్. రామచంద్ర మోహన్ అదనపు కమిషనర్. దాంతో ఆయన ఎప్పుడు వెళ్ళిపోదామానిచూస్తున్నారు. పైగా ఆయన పనిచేసినదంతా ఇన్చార్జి హోదాలోనే. చంద్రశేఖర్ ఆజాద్ ఈఓగా ఉంటే ఆయననుడిప్యూటేషన్పై ప్రధాన కార్యాలయానికి పంపి రామచంద్ర మోహన్ను నియమించారు. ఆయన ఎంతసేపు ఇక్కడి నుంచి వెళ్లిపోవడానికి చూస్తున్నారు తప్పఏం జరుగుతుందో గమనిం చడం లేదు. మొత్తం మీద అన్నవరం ప్రసాదంలో నాణ్యత తగ్గింది నిలువ ఉండడం లేదని భక్తులు నేరుగా ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈఓ ఎందుకు చర్యలు తీసుకోలేదు? తిరుమల తిరుపతిలో సంఘటన జరిగిన తర్వాత అక్కడ నెయ్యి టెస్ట్కి పంపిన తరహాలోనే ఇక్కడ ఎందుకు ల్యాబ్ టెస్ట్కు పంపలేదు?

స్వయంగా ఎమ్మెల్యే తనిఖీ చేసి ఆరోపణ చేసిన తర్వాత కూడా ఈవో ఎందుకు స్పందించడం లేదు? ఇది ఇక్కడ జరుగుతున్నచర్చ.లాబ్కు నెయ్యిని టెస్ట్కి పంపితే ఖచ్చితంగా పలు లోపాలు బయటికి వస్తాయి అని అధికారులు అంగీకరిస్తున్నారు.

వైసిపి నేతల సిఫార్సు మేరకే నేతి సరఫరా కట్టబెట్టారన్నది బహిరంగ రహస్యం. సత్యదేవుడికి అపచారం జరుగుతోంది. ఇప్పటికైనా చర్యలు తీసుకోండని భక్తులు కోరుతున్నారు. ఇప్పటికైనా ఈఓ గతంలో సరఫరా చెందిన నేతిని తిరుమల ఈఓ తరహాలో ల్యాబ్కు పంపు తారా..చూసి చూడనట్టు వదిలేస్తారా..ఇక్కడినుంచి వెళ్లిపోయేందుకే ఆసక్తి చూపుతారా తేలాల్సి ఉంది.



## సీపీఎం కార్మిక శాఖ కార్యదర్శిగా కొండలరావు ఎన్నిక



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట సిపిఎం కార్యాలయంలో నిర్వహించిన కార్మిక శాఖ మహాసభలో శాఖ కార్యదర్శిగా విప్పర్తి కొండలరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దువ్వా శేషబాబ్జి హాజరయ్యారు.సిపిఎం జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దువ్వా శేష బాబ్జి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంఎన్నికల సమయంలో ఇచ్చిన తల్లికి వందనం,ఉచిత గ్యాస్ సిలిండర్, ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం వంటి హామీలను అమలు చేయాలని అన్నారు. అలాగే ఏలేరు ఆధునీకరణకు శాశ్వత పరిష్కారం చేయాలని అన్నారు వర్షాలు వచ్చిన ప్రతిసారి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు.గత ప్రభుత్వం ఏలేరు ఆధునీకరణ మరిచిందని ప్రస్తుతం ఉన్న ఓటమి ప్రభుత్వమైన ఏలూరు ఆధునికరణకు ప్రత్యేక చర్యలు చేపట్టి శాశ్వత పరిష్కారం చూపాలని అన్నారు.అనంతరం నూతనంగా ఎన్నికైన విప్పర్తి కొండలరావు మాట్లాడుతూ మండలంలో ప్రధానంగా పిఠాపురం, కాకినాడ, రాజానగరం రోడ్డు అధ్వానంగా తయారయ్యాయిని అన్నారు. తక్షణం రోడ్లను వేసి రవాణా వ్యవస్థను మెరుగుపరచాలని అన్నారు.రాష్ట్రంలో ఇసుక కొరత వల్ల అనేకమంది కార్మికులకు ఉపాధి లేకుండా పోతుందని తక్షణం ఇసుకను అందుబాటులోకి తీసుకువచ్చి కార్మికులకు ఉపాధి కల్పించాలని అన్నారు. కార్మికులకు కనీస వేతనం 21 వేలు అమలు చేయాలని అన్నారు. స్థానికంగా ఉన్న పరిశ్రమలలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. నేడు పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలనిఅన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కరణం ప్రసాదరావు సిపిఎం నాయకులు బాలం శ్రీనివాస్, నరవ సురేష్ కుమార్,బాలం సత్తిబాబు, చల్లా మహేష్,బాలం హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## 'గ్రీన్ పెరవలి' కార్యక్రమంపై ఇంటింటికి అవగాహన

- బొట్టు పెడుతూ పాంప్లెట్లు పంచుతూ గ్రామం అంతా తిరిగిన విద్యార్థిని విద్యార్థులు, టీచర్స్
- ప్లాస్టిక్ రహిత పెరవలే మా లక్ష్యం



**పెరవలి, మేజర్న్యూస్ :** క్లీన్ పెరవలి.. గ్రీన్ పెరవలి కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 22వ తేదీ ఆదివారం ఉదయం తొమ్మిది గంటల నుండి మండల కేంద్రమైన పెరవలి గ్రామంలో స్వచ్ఛంద సంస్థల కార్యకర్తలు, ప్రైవేట్ స్కూల్స్ విద్యార్థిని విద్యార్థు లు, టీచర్స్ ఇంటింటికి తిరుగుతూ కార్యక్రమం ఉద్దేశాన్ని తెలియ జేస్తు మహిళలకు బొట్టులు పెడుతూ ప్లాస్టిక్ నిషేధాన్ని వివరిస్తూ, రోడ్లపై చెత్త వేయకుండా డస్ట్ బిన్ లు వాడకం పై అవగాహన కల్పిస్తూ కరపత్రాలు పంచి పెడుతూ, విద్యార్థిని విద్యార్థులు, టీచర్స్, స్వచ్ఛంద సంస్థలు మండల కేంద్రమైన పెరవలిలో ఇంటింటికి అవగాహన కల్పించారు. స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద మొదలుపెట్టి ఆరు టీములుగా గ్రామంలో ప్రతి ఇంటింటికి తిరుగుతూ కార్యక్రమంపై అవగాహన కల్పిస్తూ వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సేవా సంఘం కార్యదర్శి గుడివాడ బాలకృష్ణ, సభ్యులు వెంకటేశ్వరరావు, గుడివాడ వెంకయ్య, గుడివాడ చిన్నశ్రీనివాస్, గుడివాడ శ్రీహరి, సత్యరామ్ప్రసాద్, సలాది శ్రీహరి, బొడ్డు రామాంజనేయులు,రాజయ్య నాయుడు తదితరులతో పాటు వశిష్టస్కూల్నిర్వాహకులుఓలేటినారాయణరావు,వశిష్ట వినియోదారుల సంఘం కన్వీనర్ సలాది ఉదయభాస్కరరావు, ప్రైవేట్ స్కూల్ల టీచర్లు, పెరవలి గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ అవమానించినవారిపై చర్యలు తీసుకోవాలి



**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ ను అవమానించిన ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజుపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వెంటనే ఆయనను టీడీపీ నుంచి సస్పెండ్ చేయాలని అంబాజీపేట మండల దళిత నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక బస్ స్టాండ్ ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. కాళ్ల మండలం ఏలూరుపాడులో రఘురామకృష్ణంరాజు అంబేద్కర్ ఫ్లెక్సీని తొలగించడం క్షమించరాని నేరమన్నారు. ఎమ్మెల్యే దిష్టిబొమ్మను తగులబెట్టారు. పలువురు దళిత నాయకులు మాట్లాడుతూ మొదటి నుంచి రఘురామకృష్ణరాజు దళితులపై అక్కసు వెళ్లగక్కుతున్నారని అన్నారు. దేశం మొత్తం గౌరవించే అంబేద్కర్ను ఆయన అవమానించడం దారుణమన్నారు. ఆయనపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలన్నారు. ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడటం రాజ్యాంగ హక్కులకు భంగం కలిగించడమేనన్నారు. ఒక ఎమ్మెల్యేగా అందరినీ సమానంగా, సోదర భావంతో చూస్తానని ప్రమాణ స్వీకారం చేసి ఇలాంటి కార్యక్రమాల్ని ప్రోత్సహించడం దురదృష్టకరమన్నారు. ఆనంతరం రఘురామకృష్ణరాజుపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, తక్షణమే అరెస్ట్ చేయాలని అంబాజీపేట పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు. కార్యక్రమంలో నెల్లి వెంకటరమణ, నూక పెయ్యి చిన్న, గోసంగి సత్యనారాయణ, కొల్లి శ్రీనివాస్, కోట సత్తిబాబు, నాగవరపు నాగరాజు, కోట హనుమంతరావు, బీర సురేష్, గోసంగి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## యువగణపతి దర్శించుకున్న ఎం.పి. హరీష్ మాధూర్



**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** మాచవరంలో శ్రీయువ గణపతి స్వామివారిని అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధూర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. గణపతి నవరాత్రులను పురస్కరించుకుని మండలంలో గణేష్ మండపాల వద్ద ఆదివదారం భారీ అన్నసమారాధనలు నిర్వహించారు. మాచవరం పంచాయతీ కార్యాలయ సమీపంలో ఉన్న శ్రీ యువ గణపతి ఆలయం వద్ద, చిరతపూడి శివార కడలివారిపాలెంలో వరసిద్ది వినాయక స్వామి వారి ఆలయం వద్ద భారీ అన్నసమారాధన నిర్వహించారు. ఆనంతరం స్వామివారి లడ్డూను వేలం నిర్వహించారు. బైబై గణేషా అంటూ పురవీధుల్లో గణపతిని ఊరేగిస్తూ నిమజ్జనం చేశారు.

## కల్తీపై కేంద్ర సంస్థలతో దర్యాప్తు చేయాలి


**- పిఠాపురం విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** కల్తీ నెయ్యిపై కేంద్ర సంస్థలతో దర్యాప్తు చేయాలని విశ్వహిందూ పరిషత్,బజరంగ్ దళ్ కార్యకర్తలు డిమాండ్ చేశారు. పిఠాపురం ఉప్పాడ సెంటర్ వద్ద శాంతియుత నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా కన్వీనర్ వెంకటేశ్వరరావు, సురేంద్ర దత్త, దాట్ల రాజు మాట్లాడుతూ... జంతు కళేబారాల కొవ్వు ద్వారా వచ్చే నూనె, నెయ్యి వాడి అపవిత్రం చేసి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కలియుగ దైవం వెంకటేశ్వరస్వామి భక్తుల మనోభావాలను గాయపరుస్తున్నట్టు ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీవారి భక్తులు ఆందోళనకు గురవుతున్నారన్నారు. కల్తీపై కేంద్ర సంస్థలతో దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. పరమ పవిత్రంగా భావించే తిరుమల లడ్డును గత పాలకులుఅపవిత్రంచేశారని, శ్రీవారి ప్రసాదానికి ఉపయోగించే నెయ్యిలో కల్తీజరిగిందన్న ఆరోపణలపై విచారణ జరిపి ఆలయ పవిత్రతను కాపాడేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఈ ఘటనకు కారకులైన వారందరినీ కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోచెల్లుబోయినసతీష్,కొండెంపూడిశివ, కొండెంపూడి శివబాల,అంకిరెడ్డి గౌరి, కందాదేవి, కిషోర్, అల్లం కిషోర్, గుబ్బల రామకృష్ణ, పవన్,దత్త కుమార్, చిత్రాడ మోహన్శర్మ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అత్యాధునిక పరికరాలతో ఖచ్చితత్వమైన వైద్య పరీక్షలు

**- 'క్వాలిటీ కేర్ ల్యాబ్' ప్రారంభోత్సవంలో ఎంపి ఉదయ్ శ్రీనివాస్**




**కాకినాడ, మేజర్ న్యూస్ :** అత్యాధునిక వైద్య పరికరాలతో ఖచ్చితత్వమైన వైద్య పరీక్షలు అందించేందుకు వీలుగా క్వాలిటీ కేర్ ల్యాబ్ను ఏర్పాటుచేయడం కాకినాడ నగరం మరియు పరిసర ప్రాంత ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు. ఆర్థికపరమైన భారానికి వెనుకాడకుండా హైదరాబాద్, చెన్నై, ముంబయి వంటి మహానగరాలకే పరిమితమైన కొన్ని రకాల వైద్య పరీక్షలు ఈ ప్రాంత ప్రజలకు అందబాటులోకి వచ్చాయని ఆయన పేర్కొన్నారు. స్థానిక భానుగుడి జంక్షన్ సమీపంలోని చింతా వారి వీధిలో సెయింట్ ఆంథోనీ పాఠశాల ఎదురుగా డా.పి.రవీంద్ర మేనేజింగ్ డైరెక్టర్గా ఏర్పాటుచేసిన 'క్వాలిటీ కేర్ ల్యాబ్' ఆదివారం ఉదయం ప్రారంభమైంది. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎంపి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగాను, గౌరవ అతిథులుగా కాకినాడ సిటీ, రూరల్ శాసనసభ్యులు వనమాడి కొండబాబు, పంతం నానాజీలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ 20 సంవత్సరాలకు పైగా అనుభవం ఉన్న డా.పి.రవీంద్ర సారధ్యంలో ఏర్పాటైన ఈ ల్యాబ్ ప్రజల మన్ననలను పొందగలదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు మాట్లాడుతూ కాకినాడ స్మార్ట్ సిటీలో క్వాలిటీ కేర్ ల్యాబ్ను ప్రారంభించడం వైద్యపరంగా ఒక ముందడుగు కాగలదన్నారు. కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ మాట్లాడుతూ కాకినాడలో అతిపెద్ద కార్పొరేట్ హాస్పటల్లో ఖచ్చితత్వంతో కూడిన వైద్య పరీక్షలకు చిరునామాగా పేరొందిన డా.పి.రవీంద్ర ఏర్పాటుచేసిన క్వాలిటీ కేర్ ల్యాబ్ను నాణ్యతా ప్రమాణాలకు ఒక కేంద్రబిందువు అవుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కాకినాడ నగర మరియు పరిసర ప్రాంతాలకు చెందిన వివిధ ఆసుపత్రుల వైద్యులు, ల్యాబ్ టెక్నీషియన్లు తమ క్వాలిటీ కేర్ ల్యాబ్ సేవలను వినియోగించుకోవాలని డా.పి.రవీంద్ర కోరారు.ఈ కార్యక్రమంలో క్వాలిటీ కేర్ ల్యాబ్ డైరెక్టర్ లక్ష్మీ చైతన్య, కాకినాడ నగర పరిసర ప్రాంతాలకు చెందిన వైద్యులు, ల్యాబ్ టెక్నీషియన్లు, నగర ప్రముఖులు, ల్యాబ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇంచార్జ్ ఏపీఎం అవినీతిపై గోడపత్రిక

**- అక్రమ వసూళ్లపై ఆగ్రహం**



**పెదపూడి,మేజర్న్యూస్ :** పెదపూడి మండల మహిళా సమాఖ్య ఇంచార్జ్ ఏపీఎం చినబాబు భారీ అవినీతికి పాల్పడినట్టు ఆరోపణలు గట్టిగా విన్పిస్తున్నాయి. ఈ ఆరోపణలకు మరింత బలం చేకూరేటట్టు ఏకంగా చినబాబు అక్రమ వసూళ్ల పై విడుదలైన గోడపత్రిక మరింత కలకలం రేపుతుంది. పూర్తి వివరాల్లోకి వెళితే పెదపూడి ఇంచార్జి ఏపీఎం గా చినబాబు గత అయిదేళ్లుగా పనిచేస్తున్నారు. ఈ ఐదేళ్లలో ఆయన డ్వాక్రా యానిమేటర్ల ద్వారా సంఘాల నుండి అక్రమ వసూళ్లకు పాలపడినట్టు గోడపత్రికలో ప్రచురించడం జరిగింది. మండలంలో 1700 డ్వాక్రా సంఘాలు ఉండగా ఒక్కోక్క సంఘం నుండి రూ.2500 చొప్పున యానిమేటర్స్ అక్రమ వసూళ్లకు పాల్పడినట్టు ప్రచురించారు. డ్వాక్రా రుణాలు, శ్రీ నిధి రుణాలు తీసుకుంటే రూ.10 వేలు వసూళ్లు చేయడంతో పాటు, శ్రీ నిధి రుణంలో చివరి వాయిదా యానిమేటర్లు తీసుకున్నట్లు గోడపత్రికలో వివరించారు. ఈ అక్రమ వసూళ్లపై మహిళలు గట్టిగా నిలదీస్తే ఏపీఎం చినబాబుకు రూ.20 వేలు కప్పం కట్టాలని యానిమేటర్లే చెప్పుతున్నట్లు ఆరోపించారు. అదే విధంగా నాటుకోళ్ల పెంపకం కోసం రుణాలు మంజూరుకు రూ.5 వేలు వసూలు చేసారని, కానీ ఇప్పటివరకు నాటు కోళ్లు ఇవ్వలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఇంచార్జ్ ఏపీఎం చినబాబు అవినీతిపై కరకుదురు గ్రామ పంచాయతీ నోటీసు బోర్డులో గోడపత్రికను గుర్తు తెలియని వ్యక్తులు అంటించారు. ఎన్డిఎ కూటమి ప్రభుత్వం తక్షణమే స్పందించి మండల మహిళా సమాఖ్య యానిమేటర్లు, సీసీ, ఇంచార్జి ఏపీఎం పై సమగ్ర విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. మరో వైపు పెదపూడి మండలం ఏపీఎం గా పనిచేసిన రాధా అపర్ణ భారీగా అవినీతికి పాలపడటంతోపాటు లక్షల్లో అక్రమ వసూళ్లు చేసినట్టు యానిమేటర్ ఇచ్చిన పిర్యాదు మేరకు గత కొన్ని సంవత్సరాలు క్రితం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు కావడం, ఇటీవలే అప్పటి ఏపీఎం రాధా అపర్ణ కు జైలు శిక్ష, జరిమానా విధించడం జరిగింది. అదే అవినీతి ఆరోపణలు ఇప్పుడు ఇంచార్జి ఏపీఎం ఎదుర్కోవడం గమనార్హం.

సూర్య
www.suryaa.com
తూర్పుగోదావరి
సోమవారం,
23 సెప్టెంబర్ 2024




## ప్లాస్టిక్ వాడకం నిషేదించాలి

**- సర్పంచ్ నాగిరెడ్డి సతీష్‌రావు**

**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** రామచంద్రపురం మండలం హసన్‌బాద గ్రామంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్‌రావు ఆధ్వర్యంలో ఆరవ రోజు స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించారు. సర్పంచ్ నాగిరెడ్డి సతీష్‌రావు గ్రామ యువతతో కలిసి గ్రామస్థులకు అవగాహన కల్పిస్తూ "సేవ్ వాటర్", "సేవ్ ఎనర్జీ", ప్లాస్టిక్ వాడకం నిషేదించాలని ప్లకార్డ్స్‌తో గ్రామ వీధులలో ర్యాలీ నిర్వహించారు. గ్రామంలో నీటి గుంటలను గుర్తించి పారిశుధ్య కార్మికులచే మురికి నీటిని తొలగించడమైనది. ఆరోగ్య సిబ్బంది ఏఎన్ఎం వెంకటరమణ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికుల కుటుంబ సభ్యులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, సచివాలయం, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజా సూరిబాబు రాజును కలిసిన సంత మార్కెట్ నూతన కార్యవర్గం



పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : ఆదివారం పెద్దాపురం పట్టణంలో స్థానిక రాజా సూరిబాబు రాజు నివాసంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, పెద్దాపురం మున్సిపల్ మాజీ చైర్మన్ రాజా సూరిబాబు రాజును పెద్దాపురం సంత మార్కెట్ శ్రీ విజయదుర్గ అన్ని వ్యాపార వర్తకుల సంఘానికి నూతన అధ్యక్షుడుగా ఎన్నుకోబడిన కడియం శ్రీను, ఉపాధ్యక్షుడు గుండెపల్లి సుధాకర్, సెక్రటరీ నారెం వెంకటరమణ మరియు సభ్యులు మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది ఈ కార్యక్రమంలో వర్తక సంఘ సభ్యులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర పరిస్థితుల్లో సిపిఆర్ అనేది వజ్రాయుధంతో సమానం

**- సిపిఆర్ పై అవగాహన ద్వారా ప్రాణాలను రక్షించవచ్చు**
**- యువతి యువకులు చిన్నప్పటినుండే**
**సిపిఆర్ గురించి తెలుసుకోవాలి - డాక్టర్ శ్రీ రాజేశ్వరి సలాది**

**పెరవలి, మేజర్‌న్యూస్ :** సిపిఆర్ పై అవగాహన ద్వారా అత్యవసర పరిస్థితుల్లో ఒక మనిషి ప్రాణాలనురక్షించవచ్చు కావున ప్రతి ఒక్కరు సిపిఆర్‌పై అవగాహన కలిగించుకోవాలని పెరవలి మండలం లియో క్లబ్ ఫాస్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ శ్రీ రాజేశ్వరి సలాది అన్నారు. సెప్టెంబర్ 22వ తేదీ ఆదివారం మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ సిపిఆర్ ను హృదయశ్వాసకోశ పునరుజ్జీవనచర్యఅంటారు అన్నారు. కార్డియోపల్మోనరీ రిససిటేషన్ ( సీపీఆర్) అనగా వ్యక్తి యొక్క గుండె కొట్టుకోవడం స్తంభించినప్పుడు లేదాఊపిరితిత్తులు శ్వాసతీసుకోనిస్థితిలో ఉన్నప్పుడు వెంటనే ఆచర్యల పునరుద్ధరణకు చేయు అత్యవసర ప్రక్రియ అన్నారు. హృదయ శ్వాసకోశ పునరుజ్జీవన చర్య గుండె కొట్టుకోవడం ఆగిపోయినప్పుడు ప్రాణాలను రక్షించేందుకు చేసే అత్యవసర విధానం అన్నారు. తక్షణ హృదయాశ్వాసకోశ పునరుజ్జీవన చర్య గుండెపోటు బారిన పడిన వ్యక్తులను ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడ వచ్చును అన్నారు.తేలికపాటిహృదయ పునరుద్ధరణ మార్గదర్శకం హృదయపోటు లేదా శ్వాస సంబంధిత అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయాన్ని అందించే పద్ధతులను సాధారణంగా సిపిఆర్ అని కూడా అంటారు. ఒక సాధారణ వ్యక్తి సిపిఆర్ఎలాచేయాలో తెలుసుకోవడం ద్వారా అత్యవసర పరిస్థితులలో మరొకరి ప్రాణాలను కాపాడవచ్చునని ఆమె అన్నారు.
సాధారణ వ్యక్తి కి సిపిఆర్ చేయడం ఎలా..అక్కడ ఉన్న పరిస్థితిని ముందు అంచనా వేసి బాధితుడి దగ్గరకు వెళ్లే ముందు పరిసరాలు మీకు, బాధితుడికి సురక్షితం అవునా కాదా అనే విషయాన్ని నిర్ధారించుకోవాలి అన్నారు. (ఉదా: ట్రాఫిక్, ఎలక్ట్రికల్ ప్రమాదాలు).



ప్రతిస్పందన ఉందో చూడండి బాధితుడిని తాకి, "మీరు బాగున్నారా?" అని అడగండి. బాధితుడు స్పందించకపోతే, వెంటనే సిపిఆర్ ప్రారంభించండి. అత్యవసర సేవలకు కాల్ చేయండి (108 లేదా స్థానిక అత్యవసర నంబర్) ఎవరు దగ్గరలో ఉంటే, వారు కాల్ చేయనివ్వండి, మీరు సిపిఆర్‌చేయడం ప్రారంభించండి. మీరే ఒంటరిగా ఉంటే, వెంటనే అత్యవసర సేవలకు కాల్ చేయండి. బాధితుడి నోటి దగ్గర మీ చెవిని పెట్టి, ఛాతీ కదలికలు చూస్తూ, శ్వాసను గమనించండి. తగినట్లుగా శ్వాసించకపోతే (అసాధారణంగా గానీ, చాలా నెమ్మదిగా గానీ ఉంటే), వెంటనే సిపిఆర్ చేయండి. అవసరమైతే ఛాతీ నొక్కులు ప్రారంభించండి. మీ ఒక చేతిని బాధితుడి ఛాతీ పైన మధ్యలో పెట్టి, ఇంకో చేతిని దాని మీద ఉంచి, వేళ్లు కలిపి పట్టుకోండి. ఛాతీని 2 అంగుళాల లోతుగా నొక్కండి (పెద్దవారు, పిల్లల కోసం) మరియు 1.5 అంగుళాలు (శిశువులకు).100-120 నొక్కుల రేటుతో నొక్కడం మొదలు పెట్టాలి. నొక్కిన తర్వాత ఛాతీ పూర్తిగా పైకి రావాలి.చికిత్స అందుబాటులోకి వచ్చే వరకు లేదా బాధితుడు జీవ చిహ్నాలను చూపే వరకు నొక్కులు కొనసాగించండి. ప్రాణవాయువు శ్వాసలు అందించేందుకు శ్వాస మార్గాన్ని తెరవండి తలను వెనక్కి వంచి ముక్కు నొక్కండి రెండు ప్రాణవాయువు శ్వాసలు ఇవ్వండి ప్రతి శ్వాస ఒక సెకండ్ పాటు ఉండాలి.30 నొక్కులు తర్వాతవెంటనే శ్వాసలు ఇవ్వండి. అందుబాటులో ఉన్నట్లయితే అవసరమైతే ఏఈడి ఉపయోగించండి. దానిని బాధితుడి ఛాతీపై ఉంచండిఏఈడిహృదయాన్ని విశ్లేషిస్తుంది. అవసరమైతే షాక్ ఇచ్చి, వెంటనే సిపిఆర్ కొనసాగించండి. సదరు వ్యక్తి జీవన చిహ్నాలను చూపిస్తే (శ్వాసపడటం లేదా కదలడం) వైద్యసహాయంవస్తే మీరు పూర్తిగా అలసిపోతే పరిసరాలు అసురక్షితంగా ఉంటే సిపిఆర్ చేయటం ఆపవచ్చు అన్నారు.పిల్లలు మరియు శిశువుల కోసం సిపిఆర్ పిల్లలు అయితే (1సంవత్సరం నుంచి) ఒకే చేతితో నొక్కులు చేయవచ్చు.లోతు 2 అంగుళాలు ఉండాలి. శిశువులు అయితే (1 సంవత్సరం కంటే తక్కువ) రెండు వేళ్లతో నొక్కడం చేయాలి, లోతు 1.5 అంగుళాలు. 30 నొక్కులు, తర్వాత 2 శ్వాసలు ఇవ్వండి. సిపిఆర్ గురించి అనుభవం లేనివారు లేదా శ్వాసలు ఇవ్వడానికి ఇష్టపడనివారికి హ్యాండ్స్ఓన్లీ పద్ధతి మంచిదే దేనినైనా అనుసరించవచ్చు అన్నారు. సిపిఆర్ వంటి ప్రాథమిక ప్రాణరక్షణ పద్ధతులు చాలా అవసరం. మీరు ఈ పద్ధతులు పాటించడం ద్వారా బాధితుడి ప్రాణాలు కాపాడవచ్చు అని ఆమె అన్నారు. ఈ మధ్యకాలంలో పక్షులపై తోటి పక్షులు సిపిఆర్ తరహా విధానాన్ని అమలుపరిచి వాటిని బతికించుకోవడం తరచు మనం వీడియోలలో చూస్తూనే ఉన్నాం.దీనిని బట్టి కూడా సిపిఆర్ అత్యవసర పరిస్థితుల్లో మనిషిని బ్రతికించడానికి వజ్రాయుధంగా పనిచేస్తుందనే విషయం ప్రతి ఒక్కరూ గమనించాలి అన్నారు.

## వచ్చే నెల 16వ తేదీన
## శ్రీ విజయ బేతాళస్వామివారి వాహన ఉత్సవం



**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** విజయదశమిని పురస్కరించుకొని అంబాజీపేట, మాచవరం శ్రీ అభ్యుదయ శెట్టిబలిజ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వచ్చే నెల 16వ తేదీన శ్రీ విజయ బేతాళ స్వామివారి వాహన ఉత్సవాన్ని నిర్వహించనున్నట్లు సంఘ అధ్యక్షులు దొమ్మేటి వెంకట రామారావు, ఉత్సవ కమిటీ చైర్మన్ శీలం సత్య అర్జున మోహనరావు, సంఘ సభ్యులు తెలిపారు. అంబాజీపేట సంఘ కళ్యాణ మండపం భవనంలో 13 పాలాల సంఘ సమావేశం కార్యదర్శి మట్టపర్తి రాము అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ వచ్చే నెల 3వ తేదీన బేతాళ స్వామి వారి కళశ స్థాపన జరుగుతుందన్నారు. ఉదయం 7 గంటలకు మాచవరం రామ్ ఘాట్ కౌశిక నుండి శ్రీ విజయభేళ స్వామి కలశను మేళతాళాలతో ఊరేగింపుగా తీసుకునిన స్థానిక పెద్ద వీధిలో ఉన్న బేతాళ స్వామి ఆలయం వద్ద స్థాపన చేస్తామన్నారు. కలశ స్థాపనకు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని శాంతియుత వాతావరణంలో విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఉపాధ్యాక్షుడు దొమ్మేటి శ్యామ్. విత్తనాల ఇంద్రశేఖర్, దొమ్మేటి సత్యమోహన్, బొంతు పెదబాబు, గుత్తుల పండు, జాయింట్ సెక్రటరీ మట్టపర్తి సత్యనారాయణ, దొమ్మేటి సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం
## - అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి




పెదపూడి, మేజర్ న్యూస్ : ప్రజలకు మేలు చేయడానికే ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యిందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తిచేసుకున్న సందర్భంగా ఆదివారం పెదపూడి మండలం పుట్టకొండలో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ వందరోజుల్లోనే సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పంచాయితీలు, మున్సిపల్ నిధులు రూ.12 వేల కోట్లు దారి మళ్లిస్తే తమ ప్రభుత్వం పంచాయితీలకు రూ.1452 కోట్లు విడుదల చేసిందన్నారు. రైతుల ధాన్యం బకాయిలు రూ.1674 కోట్లు విడుదల చేశారన్నారు. ఆరోగ్యశ్రీకి జగన్ రూ.1600 కోట్లు బకాయిలు పెట్టాగా తమ ప్రభుత్వం రూ.700 కోట్లు బకాయిలు చెల్లించారన్నారు. నీరు-చెట్టు బకాయిలు రూ.256 కోట్లు, రాజధాని కౌలు రైతుల బకాయిలు రూ.400 కోట్లు, పేదల గృహనిర్మాణ బకాయిలు రూ.50 కోట్లు చెల్లించినట్లు పేర్కొన్నారు. చేనేత వృత్తిదారులకు జీఎస్టీ ఎత్తివేత, గృహ నిర్మాణానికి అదనంగా రూ.50 వేలు మంజూరు చేశామన్నారు. విశాఖ రైల్వే జోన్‌కు మడపర్లోవలో 52 ఎకరాలు పూర్తి హక్కులతో కేటాయించిన ఘనత తమ కూటమి ప్రభుత్వానిదేనని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పుట్టా గంగాధర్ చౌదరి, సానా శ్రీను, జనసేన ఎంపీటీసీ మద్దూరి సూరిబాబు పాల్గొన్నారు.

## వెంకన్న సన్నిధిలో ఎమ్మెల్యే ధర్మరాజు ప్రత్యేక పూజలు



ఆత్రేయపురం,మేజర్‌న్యూస్:కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారిని ఆదివారం ఉంగుటూరు శాసనసభ్యులు పచ్చమట్ల ధర్మరాజు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈయనకు ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. డిప్యూటీ కమిషనర్ భూపతిరాజు కిషోర్ కుమార్, సిబ్బంది స్వామివారి చిత్రపటం అందించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ పి.ఎస్.రాజు తదితరులు ఉన్నారు.

## శ్రీరాముడి వల్ల రఘువంశ కీర్తి ప్రతిష్టలు



**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** శ్రీరాముడి వల్ల రఘువంశ కీర్తి ప్రతిష్టలు ఎంతగానో పెరిగాయని గుంటూరు జిల్లా నంబూరుకు చెందిన కాళీ వన ఆశ్రమానికి చెందిన చంద్రకాళీప్రసాద్ మాతాజీ శిష్యులు శ్రీనివాస రామనుజదాసు చెప్పారు. అంబాజీపేట పెద్ద వీధిలో ఉన్న ఎ.వి.ఆర్.గ్రాండ్ ఎ.సి కళ్యాణ మండపంలో శ్రీమద్రామయణ ప్రవచనాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పితృవాక్యపరిపాలకుడు, ఒకే మాట, ఒకే బాణం, ఒకే భార్యగా కీర్తిగాంచిన సద్గుణ సంపన్నుడన్నారు. అరణ్యావాసం చేస్తున్న సమయంలో అయోధ్య ప్రజలు రాముని సేవలో తరించేందుకు బ్రహ్మచర్యం పాటించారన్నారు. రామ రావణయుద్ధంలో కూడా శ్రీరాముడు యుద్ధధర్మం పాటించడని, ఆయుధాలు లేకుండా అచేతనంగా ఉన్న రావణాసురుడిని క్షమాగుణంతో వదిలి పెట్టి మర్నాడు రమ్మని చెప్పడం రామునికే చెల్లిందన్నారు. తొలుత ప్రవచన కార్యక్రమ నిర్వాహకులు అప్పన రవికుమార్, రేవతి దంపతుల స్వగృహంలో విష్ణు సహస్ర నామ పారాయణ, రామరక్షా స్త్రోత్రం, నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## శ్రీ ప్రకాష్ సినర్జీ పాఠశాలలో టేబుల్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ 2024 పోటీల ముగింపు కార్యక్రమం



పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం రామారావుపేటలో గల శ్రీ ప్రకాష్ సినర్జీ టేబుల్ టెన్నిస్ అకాడమీలో మూడురోజుల పాటు జరిగిన సి.బి.యస్.యి క్లస్టర్ 7వ టేబుల్ టెన్నీస్ చాంపియన్ షిప్ 2024 - 25 పోటీలలో గ్రూప్ విభాగంలో- అండర్-14, అండర్-17, అండర్-19 (బాయ్స్ & గర్ల్స్) మరియు ఇండివిద్యుయల్ విభాగంలో - అండర్-14, అండర్-17, అండర్-19 (బాయ్స్ & గర్ల్స్ ) లలో విజేతలను ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కాకినాడ టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ సెక్రటరీ కె.మోహన్‌బాబు విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ నేటి కాలంలో విద్యార్థులలో, విద్యార్థుల తల్లిదండ్రులలో టేబుల్ టెన్నిస్ ఆట పట్ల ఆసక్తి పెరిగిందని చెప్తూ, క్రీడా కారులు ఆటాడే సమయంలో వారి ఆటను వారినే ఆడానివ్వాలి అని మధ్యలో కోచ్లు వారిని ఆందోళనకు గురిచేయకూడదు అని పేర్కొన్నారు. శ్రీ ప్రకాష్ సినర్జీ పాఠశాల డైరెక్టర్ మరియు ఆంధ్రప్రదేశ్ టేబుల్ టెన్నీస్ అసోసియేషన్ డెవెలప్మెంట్ కమిటీ చైర్మెన్ సిహెచ్. విజయ్ ప్రకాష్ మాట్లాడుతూ క్రీడాకారులు ఎప్పుడూ చైతన్య వంతంగా వుండాలని, ప్రాక్టీస్ ను ఎప్పుడూ ఆపకుండా నిత్యం ప్రాక్టీస్ చేస్తూ వుండాలని, ప్రాక్టీస్ ఆపివేస్తే విజయాలు సాధించలేము అని చెప్తూ, ప్రాక్టీస్ ఆపిన వాళ్లు ముసలివారితో సమానమని చెప్పారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్కు చెందిన టేబుల్ టెన్నీస్ ఇంటర్నేషనల్ కోచ్ సురేష్ మాట్లాడుతూ ఇంత ఆహ్లాదకరమైన వాతావరణంలో ఇంత గొప్ప టేబుల్ టెన్నీస్ అకాడమీని నిర్మించి,
ఈ అకాడమీ నుంచి అండర్-11 మొదలుకొని అండర్-19 వరకు క్రీడాకారులను తయారుచేయడం చాలా గొప్ప విషయమని చెప్తూ దీనికి కారకులైన విజయ్ ప్రకాష్ మనస్ఫూర్తిగా అభినందించారు. కాకినాడలో టేబుల్ టెన్నీస్ వైస్ ప్రెసిడెంట్ దంటు భాస్కర్ మాట్లాడుతూ క్రీడాకారులు అందరూ చక్కని క్రీడా నైపుణ్యం చూపించారని ఆటలలో గెలుపు, ఓటములు సహజమని ఓడిపోతే మరింత పట్టుదల పెరుగుతుందని మన ప్రయత్నాన్ని మాత్రం విడిచిపెట్టకూడదని చెప్పారు.ఈ కార్యక్రమంలో శ్రీ ప్రకాష్ సినర్జీ పాఠశాల జాయింట్ సెక్రటరీ సిహెచ్. సమీరా శ్రీ ప్రకాష్ సినర్జీ పాఠశాల సీనియర్ ప్రిన్సిపాల్ ఎమ్.వి.వి.యస్. మూర్తి, అకడమిక్ కోఆర్డినేటర్స్, చీఫ్ రిఫరీ రమణ కుమార్, అసిస్టెంట్ చీఫ్ రిఫరీ వేణుగోపాల్, టేబుల్ టెన్నిస్ అంపైర్స్ మరియు ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలకు చెందిన కోచ్లు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

# గోదావరి నదిని పరిరక్షించుకోవాలి

**- లయన్స్ వినూత్న కార్యక్రమం**






**రాజమండ్రి, మేజర్ న్యూస్ :** లయన్స్ క్లబ్ రాజమహేంద్రవరం ఆధ్వర్యంలో ప్రపంచ నదుల దినోత్సవాన్ని పుష్కర ఘాట్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. క్లబ్ అధ్యక్షులు మద్దుల వి.ఎస్.శ్రీరామ గుప్త ఆధ్వక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని గోదావరి మాతకి పుష్పమాల సమర్పించి, పూజించడంతో ఈ ప్రారంభించారు. అనంతరము అందరూ గోదావరి నీటిలో దిగి , మన నగరంతో పాటు పలు ప్రాంతాలకు మంచి నీటి అవసరాలు తీరుస్తున్న గోదావరి నదిని పరిరక్షించుకోవాలని, నది కాలుష్యాన్ని నివారించాలని నినాదాలు చేసారు.అధ్యక్షులు గుప్త మాట్లాడుతూ నీటి సంరక్షణ ఎంతో ప్రాధ్యానత కల్గివుందని,అనేక ప్రాంతాలలో నీటి సమస్య అధికంగా వుందని వివరించారు.నీటి కోసం ఇప్పటికే అనేక ప్రాంతాలలో గోడవలు జరుగుతున్న విషయాలను మనం చూస్తూనేవున్నామని చెప్పారు. ఈ కార్యక్రమాని కి ముఖ్యఅతిధి గా విచ్చేసిన పూర్వపు గవర్నర్ గ్రంధి వెంకటేశ్వర రావు క్లబ్ సభ్యుల అందరితో గోదావరి నదిని పరిరక్షించడానికి, కాలుష్యాన్ని నివారించడానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. లయన్ వెంకటేశ్వర రావు గారు మాట్లాడుతూ మన మానవ జీవనాధారానికి అవసరమైన జలాన్ని అందిస్తున్న నదులను పరిరక్షంచుకోవాలసిన అవసరముందని అన్నారు. నదీ జలాలు సముద్రం పాలు కాకుండా , నదుల అనుసంధానాన్ని కొనసాగించి మానవ జల అవసరాలు తీర్చుకోవడానికి నదీ జలాలు ఉపయోగించుకోవలసిన అవసరాన్ని వివరించారు.క్లబ్ కార్యదర్శి వెన్నా కుమార స్వామి వందన సమర్పణ చేసారు. ఈ కార్యక్రమం ఏర్పాట్లు క్లబ్ అడ్మిన్ లయన్ గ్రంధి వసంత కుమారి చేసారు. ఈ కార్యక్రమం లో ట్రెజరర్ రాఘవరావు , లయన్ బుచ్చిరాజు, మాధవరావు, భాస్కర రావు, మృత్యుజయం, సురేష్, సాయిరామ్, దాసరి గిరీష్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకన్న సాక్షిగా కల్తీ నెయ్యి అమ్మకాలు

**- భక్తుల జీవితాలతో**
**చెలగాటమాడుతున్న కల్తీ వ్యాపారులు**





**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** కల్తీ నెయ్యి వ్యాపారులకు ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. పవిత్ర పుణ్యక్షేత్రం తిరుపతి లడ్డులో కల్తీ నెయ్యి వినియోగించారని ఆరోపణలు సంచలనం రేపుతున్నప్పటికి ఆత్రేయపురం మండలంలో కల్తీ నెయ్యి వ్యాపారులు ఏమాత్రం తగ్గడం లేదు.
ఆత్రేయపురం కేంద్రంగా చిరు వ్యాపారులు తయారు చేసే పూతరేకుల కేంద్రాలకు కల్తీ నెయ్యిని సరఫరా చేసి కోట్లు దండుకుంటున్నారు.
కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయానికి వచ్చే భక్తులు ఈ కల్తీ వ్యాపారుల ఆగడాలను గుర్తించకుండా కల్తీనెయ్యితో తయారుచేసిన పూతరేకులను కొనుగోలు చేస్తూ అనారోగ్యాలబారిన పడుతున్నారు. అయితే కల్తీ నెయ్యి వాడుతున్నారని తెలియడంతో లబోదిబోమంటున్నారు. కల్తీ నెయ్యిని అరికట్టాల్సిన అధికారులు ఈ అక్రమాలపై దృష్టి సారించకపోవడంతో మండలంలో కల్తీ నెయ్యి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా జరుగుతుంది. పశ్చిమ గోదావరి జిల్లా నుండి వచ్చి కల్తీ నెయ్యితో గ్రామాల్లో పబ్లిక్ గా అమ్ముతున్న పట్టించుకునే అధికారులు కరువయ్యారు.దీంతో తణుకు నుండి పలువురు కల్తీ నెయ్యి వ్యాపారులు మోటార్ సైకిల్‌పై తీసుకువచ్చి బొబ్బర్లంక నుంచి ఆత్రేయపురం వరకు దారి పొడవున ఉన్న పూతరేకుల తయారీ కేంద్రాలకు విచ్చలవిడిగా సరఫరా చేస్తున్నారు. గతంలో కల్తీ నెయ్యి అమ్మకాలు సాగిస్తున్నవారిని గ్రామస్తులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు.
అతని వద్దనుండి పోలీసులు 70 కేజీలు కల్తీని స్వాధీనం చేసుకుని జిల్లా ఆహార తనిఖీ అధికారికి సమాచారం అందించారు. అలాగే పులిదిండి గ్రామంలో గ్రామస్తులు కల్తీ నెయ్యి వ్యాపారిని పట్టుకుని అప్పగించారు. అయితే చట్టాల్లో ఉన్న ఆసరాగా చేసుకుని కల్తీ వ్యాపారులు కొద్దిపాటి జరిమానా చెల్లించి తిరిగి కల్తీ నెయ్యి వ్యాపారం యదేచ్ఛగాసాగిస్తున్నారు. దేశంలోని వివిధ ప్రాంతాలతో పాటు విదేశాలకు సైతం ఎగుమతి అవుతున్న ఆత్రేయపురం పూతరేకుల తయారీలో కల్తీ నెయ్యి వినియోగించకుండా జిల్లా ఫుడ్ సేఫ్టీ నియంత్రణ అధికారులుదృష్టి సారించి ప్రజల ఆరోగ్యానికి భద్రత కల్పించాలనిస్థానికులు కోరుకున్నారు.

## రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలకు అప్పారి భాగేష్ చైతన్య ఎంపిక




**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలకు శ్రీనివాస తైక్వాండో క్రీడాకారుడు అప్పారి భాగేష్ చైతన్య ఎంపికైనట్లు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా తైక్వాండో ప్రధాన కార్యదర్శి, సీనియర్ కోచ్ పితాని త్రిమూర్తులు తెలిపారు. అంబాజీపేట జెడ్పీ హైస్కూల్లో చైతన్యను పలువురు క్రీడాకారులు ఆదివారం అభినందించారు. ఈ సందర్భంగా త్రిమూర్తులు మాట్లాడుతూ ఈ నెల 21వ తేదీన కాకినాడ జిల్లా క్రీడా మైదానంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అండర్ -19 స్కూల్ గేమ్స్ తైక్వాండో పోటీలు నిర్వహించారన్నారు. ఈ పోటీలలో భాగేష్ చైతన్య అత్యంత ప్రతిభ కనబర్చి జిల్లా మొదటి స్థానంలో నిలిచారన్నారు. దాంతో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడన్నారు. త్వరలో రైల్వే కోడూరులో జరుగు రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీల్లో పాల్గొనున్నాడన్నారు. బాగేష్ చైతన్యను ఎంఈఓలు కాంద్రేగుల వెంకటేశ్వరరావు, మోకా ప్రకాష్, హెచ్ఎం కదలి సాయిరామ్, పీడీ కె.ఆదిలక్ష్మి, పీఈటీ అందె సూర్యకుమారి. పీఎంసీ సభ్యులు అభినందనలు తెలిపారు.

## వరద బాధితుల సహాయార్థం ముందుకు రావడం అభినందనీయం




కాకినాడ,మేజర్‌న్యూస్ : విజయవాడ వరధ బాధితులకు తమ వంతు సాయం అందించేందుకు పి.ఆర్. గవర్నమెంట్ కాలేజ్ గ్రౌండ్ యూజర్స్ అసోసియేషన్ సభ్యులు ముందుకు రావడం అభినందనీయం అని కాలేజ్ ప్రిన్సిపాల్ తిరుపాణ్యం పేర్కోన్నారు. కాకినాడ పి.ఆర్‌గవర్నమెంట్ కాలేజ్ గౌండ్లో గ్రౌండ్ యూజర్స్ అసోసియేషన్ సభ్యులు కాలేజ్ ప్రిన్సిపాల్ తిరుపాణ్యంకు వరద భాదితుల సహాయార్థం విరాళంఅందించినచెక్కును అందించారు. ప్రిన్సిపాల్ తిరుపాణ్యం గ్రౌండ్‌లి యూజర్స్ అసోసియేషన్ సభ్యులను కలసి అభినందించారు.ఈ సందర్భంగా గ్రౌండ్ యూజర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సెక్రటరీలు పంపన సాయి,తలాటంహరీష్‌లు మాట్లాడుతూ తమ సభ్యులు అంత ప్రభుతానికి అండగా సి.ఎం. సహాయ నిధికి లక్షనూట పదహారు రూపాయలు అందించామన్నారు. కాలేజ్ ప్రిన్సిపాల్ తిరుపాణ్యం మాట్లాడుతూ కాలేజ్ అభివృద్ధిలో దాతలు గ్రౌండ్ యూజర్స్ అసోసియేషన్ సభ్యులు అందిస్తున్న సేవలను అభినందించారు. అసోసియేషన్ సభ్యుడు ముప్పన పురుషోత్తం మాట్లాడుతూ కాలేజ్ అభివృద్ధిలో తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్, వర్మ, పి.డి. వర్మ, సభ్యులు పాల్గొన్నారు.

## సామర్లకోటలో కూచిపూడి శాస్త్రీయ సంగీత పరీక్షలు



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** ప్రాచీన కళా కేంద్రం చండిగర్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ పరిధిలో స్థానిక భాష్యం ప్రైవేటు పాఠశాలలో ఆదివారం కూచిపూడి నృత్యం శాస్త్రీయ సంగీతం పరీక్షలను నిర్వహించారు. సెంట్రల్ హెడ్ బేతా సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన పరీక్షల్లో పాల్గొనేందుకు సామర్లకోట, కాకినాడ, పెద్దాపురం, అన్నవరం, రాజమహేంద్రవరం ప్రాంతాలకు చెందిన 46 మంది విద్యార్థులు హాజరయ్యారు.నృత్యం, సంగీతం విభాగాల్లో జూనియర్ విభాగంలో సర్టిఫికెట్ కోర్సులకు, సీనియర్ విభాగాల్లో డిప్లమో కోర్సులకు చెంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. కర్ణాటక సంగీతానికి హైదరాబాదుకు చెందిన మధుసూదన్‌రావు, కూచిపూడి నృత్యానికి హైదరాబాద్కు చెందిన దీప్తి సరోజినీ ఎగ్జామినర్లుగా వ్యవహరించినట్లు సెంట్రల్ హెడ్ తెలిపారు.

సూర్య
తూర్పుగోదావరి
సోమవారం,
23 సెప్టెంబర్ 2024



## విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించండి





**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** జల ప్రవాహంలో కొట్టుకుపోయిన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించారని వైద్యులకు రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి సూచించారు. మారేడుమిల్లి జల తరంగిణి జలపాతం వద్ద ఆదివారం మెడికో విద్యార్థులు కొట్టుకుపోయిన ప్రమాదం గురించి సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి వెంటనే రంపచోడవరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వద్ద చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు.

ప్రమాదం ఏ విధంగా జరిగిందో తెలుసుకుని ఆసుపత్రిలో చేరిన విద్యార్థులకు మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు. ఈ ప్రమాదంలో చిక్కుకున్న విద్యార్థులకు సహాయ కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. సంఘటనా స్థలంలో గాలింపు చర్యలు చేపట్టి కొట్టుకుపోయిన విద్యార్థుల ఆచూకీ తెలుసుకోవాలని, మిగతా విద్యార్థులు స్వస్థలాలకు క్షేమంగా వెళ్లేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

## స్కూల్ గేమ్స్‌లో ఖండవల్లి హాస్టల్ విద్యార్థుల ప్రతిభ



పెరవలి, మేజర్ న్యూస్ : తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం ఖండవల్లి హైస్కూలులో సెప్టెంబర్ 20 వ తేదీ శుక్రవారం జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్జీఎఫ్) నిర్వహించిన ఆటల పోటీల్లో స్థానిక ఎస్సీ బాలుర వసతి గృహానికి చెందిన విద్యార్థులు తొమ్మిదో తరగతి విద్యార్థి ఎం.సాత్విక్ వాలీబాల్ ఫస్ట్ ప్రైజ్ గెలుచుకున్నాడని, 9వ తరగతి విద్యార్థి సుశాంత్ సెకండ్ ప్రైజ్ గెలుచుకున్నాడని రన్నింగ్, వాలీబాల్, కబడ్డీలో 3 మెడల్స్ సాధించారని హాస్టల్ వార్డెన్ యు.వినోదరావు తెలిపారు. విజేతలను సెప్టెంబర్ 22వ తేదీ ఆదివారం కానూరు సర్పంచ్ భావన మధు పూర్ణచందు అభినందించారు.

# ఇది మంచి ప్రభుత్వం మనందరి ప్రభుత్వం

### – ఎమ్మెల్యే బండారు

**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం 100 రోజులు పాలన సాగించిందని, ఇది మంచి ప్రభుత్వం మనందరి ప్రభుత్వం అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఆదివారం ఆత్రేయపురం గ్రామ సచివాలయము వద్ద 'ఇది మంచి ప్రభుత్వం' ప్రజావేదిక మరియు స్వచ్ఛతాహి సేవా కార్యక్రమములలో ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ముందుగా రావి చెట్టు సెంటర్ వద్ద అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్వచ్ఛతా హి సేవా ర్యాలీలో పాల్గొని పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇంటి ఇంటికి స్టిక్కర్ అంటించి, కరపత్రం ద్వారా కూటమి ప్రభుత్వం వందరోజులలో చేసిన మంచి పనులను ప్రజలకు వివరించారు. అనంతరం సచివాలయం వద్ద మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను తెలిపారు. ప్లాంట్ ఫర్ మథర్ కార్యక్రమంలో భాగంగా మహిళలకు మొక్కలు పంపిణీ చేసారు. స్వచ్ఛతాహి సేవా పోటీలలో వితేజలైన విద్యార్థులకు బహుతులు పంపిణీ చేసారు. పంచాయితీ పారిశుధ్య కార్మికులకు కిట్ల పంపిణీ చేసి వారిని దుశ్శాలువాతో సత్కరించారు ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, మహాత్మా గాంధీ, దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం సచివాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రజా వేదికలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం ఈ వంద రోజులలో





చక్కని ప్రజాపాలన అందించి, ప్రజలకు చేసిన మంచిని ప్రజా వేదిక ద్వారా ప్రజలకు తెలియజేయడం జరుగుతుందనీ, ఈ 100 రోజులలో నిరుద్యోగ యువతకు అండగా మెగా డిఎస్సితో 16,437 ఉపాధ్యాయ పోస్ట్‌ల భర్తీని చేపట్టడం, ఒకేసారి వెయ్యి రూపాయల సామాజిక పెన్షన్ల సొమ్ము పెంపు, ఒకటో తేదీన ఉద్యోగుల జీతాల చెల్లింపు అన్నదాతలకు 1,674 కోట్ల ధాన్యం కొనుగోలు బకాయిలు చెల్లింపు, 1,452 కోట్లు స్థానిక సంస్థలకు విడుదల, 175 అన్నా క్యాంటీన్ల ఏర్పాటు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, విజయవాడ వరదల సమయంలో ముఖ్యమంత్రి సేవలు తదితర అంశాలను వివరించారు. అదేవిధంగా వాడపల్లి వేంకటేశ్వర స్వామివారి ఆలయాభివృద్ధి, రోడ్లు డ్రెయినేజీల పనులు, పిచ్చుకలంక,లొల్ల పర్యాటక ప్రాంతాల అభివృద్ధి, లొల్ల లాకుల ఆధునీకరణ పులిదిండి బొబ్బర్లంక రోడ్డు అభివృద్ధి తదితర అభివృద్ధి పనులలో ప్రభుత్వం ఏవిదంగా ముందుకెళుతుందో వివరించారు. స్వచ్ఛతాహి సేవా కార్యక్రమములో గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేలా చూసుకోవాలని మరియు పరిశుభ్రతే మన ఆరోగ్య ప్రగతికి దిక్సూచి అని మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని, మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణకు కృషి చేద్దాం అని తెలియజేసారు. ఈ కార్యక్రమములో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు, సర్పంచ్ గెద్దం సుధ, ముళ్ళపూడి భాస్కరరావు, ఎంపీడీఓ నాతి బుజ్జి, సర్పంచులు కాయల జగన్నాధం, మెర్ల రాము ముత్తాబత్తుల రాజు, నరాలశెట్టి సుబ్బలక్ష్మి వెంకన్న, జుజ్జవరపు శ్యామలహరిబాబు, తోటకూర సుబ్బరాజు, అధికారులు ఈఓఆర్డీ శ్రీనివాస్, డీటీ ఇస్మాయిల్, ఏఈ సత్యనారాయణ, ఐసిడిఎస్ సిబ్బంది, డ్వాక్రా సిబ్బంది,ఉపాధిహామీసిబ్బంది,పంచాయితీ కార్యదర్శులు, గ్రామ సచివాలయ సిబ్బంది, డ్వాక్రా మహిళలు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## 3 వేల మందికి అన్నదానం





**కాకినాడ, మేజర్ న్యూస్ ప్రతినిధి :** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఎక్కడలేని విధంగా కాకినాడ గోల్డ్ మార్కెట్ సెంటర్‌లో బంగారు, వెండి వర్తకుల సంఘం ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు వైభవోపేతంగా జరుపుతారు. కొన్ని దశాబ్దాలుగా ఈ ఆనవాయితీ కొనసాగుతోంది. పైగా ఈ గణపతి మండపం వద్ద సామూహిక వరలక్ష్మి వ్రతాలు, లలితా సహస్రనామ పారాయణ వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరుగుతాయి. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం సంప్రదాయంగా వస్తోంది. ఇందులో భాగంగా ఆదివారం మహాన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. 3 వేల మంది పైగా భక్తులు హాజరై అన్నప్రసాదం స్వీకరించారు. కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ళ ఉదయ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. బంగారు వెండి వర్తక సంఘం ప్రతినిధులు రామకృష్ణ, సాయిబాబా, మట్టపర్తి సురేష్ తదితరులు ఎంపీకి సన్మానం చేసి మెమెంటో అందజేశారు. బంగారు వెండి వర్తకల సంఘం చేస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలను ఎంపీ అభినందించారు. ప్రజల్లో ఆధ్యాత్మిక భావాలు ఏర్పడితే సమాజంలో శాంతి సౌకర్యాలు వెల్లివిరుస్తాయని ఎంపీ ఉదయ శ్రీనివాస్ పేర్కొన్నారు.

## పెద్దాపురం డిఎస్‌పిగా శ్రీహరి రాజు బాధ్యతలు స్వీకరణ

### – మర్యాదపూర్వకంగా కలిసిన పెద్దాపురం సిఐ, ఎస్సైలు



పెద్దాపురం,రూరల్ **మేజర్‌న్యూస్ :** పెద్దాపురం సబ్ డివిజన్ డిఎస్‌పిగా డి.శ్రీహరిరాజు ఆదివారం నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. ఈయన సాధారణ బదిలీలలో భాగంగా రాజమండ్రి ఎసిబి డిఎస్‌పిగా విధులు నిర్వహిస్తూ పెద్దాపురం డిఎస్‌పిగా రావడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివారం పెద్దా పురం డివిజన్ పరిధిలో గల సిఐలు, ఎస్సైలు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డిఎస్‌పి శ్రీహరి రాజును మర్యాద పూర్వకంగా కలుసుకుని అభినందించారు. దీనిలో భాగంగా పెద్దాపురం సిఐ క్రాంతికుమార్, ఎస్సై వి.మౌనికలు, డిఎస్‌పి కార్యా లయ సిబ్బంది డిఎస్‌పిని కలిసినవారిలో ఉన్నారు. ఇప్పటివరకు ఇక్కడ డిఎస్‌పిగా విధులు నిర్వహించిన కె.లతాకుమారి విజయ వాడకు బదిలిపై వెళ్ళారు.

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత – డా॥ చేయూత రవి



కాకినాడ, మేజర్‌న్యూస్ : స్వచ్ఛ సాగర్ – సురక్షిత సాగర్ నినాదంతో చేయూత సంస్థ ఆధ్వర్యంలో చేయూత సభ్యులు కాకినాడ పట్టణ ప్రజలు మరియు అత్యధిక సంఖ్యలో చిన్నారులతో బీచ్ క్లీన్ అప్ కార్యక్రమం స్థానిక ఎన్టీఆర్ బీచ్ నందు ఆదివారం నిర్వహించడం జరిగింది. చేయూత అధ్యక్ష, కార్యదర్శులుడా॥ రవికుమార్, అలీమ్ లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణను తమ బాధ్యతగా తీసుకోగలిగితే ప్రజలందరినీ అనేక వ్యాధుల బారిన పడకుండా కాపాడుకోగలమని పిలుపునిచ్చారు. ఇటీవల వినాయక విగ్రహాల నిమర్జన సందర్బంగా పూజా సామాన్లతో బీచ్ లో చెత్త భారీగా పేరుకుపోయిందని వాటిని క్లీన్ చేయడానికి తమ సభ్యులతో పాటు బీచ్ సందర్శకులు కూడా సహకరించారని అన్నారు. సముద్రం వల్ల మానవాళికి అనేక ప్రయోజనాలు వున్నాయని వివరించారు. జిల్లా సైన్స్ అధికారి మరియు చేయూత పర్యావరణ విభాగం చైర్మన్ శ్రీనివాస్ వినీల్ మాట్లాడుతూ ప్రజలందరూ పరిసరాల శుభ్రతపై అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. రోటరీ చేయూత భవన్ చైర్మన్ సురభి శారద మాట్లాడుతూ చిన్నారులు ఇప్పటి నుండే వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు తాము నివసించే ప్రాంతాలను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం అలవాటు చేసుకోవాలని అన్నారు. ప్రముఖ న్యూరో సర్జన్ కె.చంద్రశేఖర్‌రెడ్డి కుటుంబ సమేతంగా విచ్చేసి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో చేయూత ఆర్థిక కార్యదర్శి చింతా నారాయణ మూర్తి ,రైతుకు వందనం చైర్మన్ చీకట్ల సత్యనారాయణ, బ్లడ్ విభాగం చైర్మన్ శ్రీనివాసరావు, చేయూత చిరుదీపం చైర్మన్ తేజస్వి, మహిళా విభాగం కార్యదర్శి అంగాడ లక్ష్మి, చిల్డ్రన్ సైన్స్ కాంగ్రెస్ సమన్వయ కర్త కేసరి శ్రీనివాసరావు, సైన్స్ టీచర్ రమణమూర్తి, వ్యవసాయ విస్తరణాధికారులు రత్న ప్రశాంతి, శ్రీధర్, చింతా పవన్ కళ్యాణ్, విజయ్, శివ మాధవ్, సత్య తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో వాటర్ ట్యాంకు, సింక్ టాప్‌లను ఏర్పాటు చేసిన పూర్వ విద్యార్థులు




**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన రాజవొమ్మంగి జిల్లా పరిషత్ హై స్కూల్ నందు విద్యార్థులు సౌకర్యార్థం రూ.50,000 వ్యయంతో 1000 లీటర్ల సింథటిక్ వాటర్ ట్యాంకు, పైప్ లైన్, వాటర్ టాపులతో కూడిన హ్యాండ్ వాష్ (లార్జెస్ట్ సింక్) ను 2004– 2005 కు చెందిన పూర్వ విద్యార్థులుఏర్పాటు చేశారు. ఆదివారం పాఠశాల ఇంచార్జ్ హెచ్ఎం సి.హెచ్.వి.వి. సత్యనారాయణ, పేరెంట్స్ కమిటీ, పూర్వ విద్యార్థులు టెంకాయలు కొట్టి, రిబ్బన్ కత్తిరించి నీటి కులాయి టాప్‌లు (హ్యాండ్ వాష్) ప్రారంభించారు. మధ్యాహ్నం భోజనం కార్యక్రమంలో విద్యార్థుల సౌకర్యార్థం పాఠశాలలో పిల్లలకు ట్యాంక్‌తో కూడిన వాటర్ టాపులు ఏర్పాటు చేసినట్లు పూర్వ విద్యార్థులు తెలిపారు. గతంలోపాఠశాలలో నిర్వహించినపూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమంలో స్థానిక పాఠశాల హెచ్ఎం తమ దృష్టికి పాఠశాలకు చెందిన నాలుగు సమస్యలు తెచ్చారని వీటిలో ప్రధానమైన వాటర్ ట్యాంక్ కులాయి సమస్యను తీర్చడం జరిగిందని పూర్వ విద్యార్థులు చింతలపూడి రాజా, ఈగల జ్ఞానేశ్వర్ (జానీ), సూర్య కుమారి తదితర పూర్వ విద్యార్థులు తెలిపారు. తన బ్యాచ్ ఇదివరకే రెండు కార్యక్రమాలు చేయడం జరిగిందని ఇది మూడో కార్యక్రమ మన్నారు. ఇంచార్జ్ హెచ్ఎం సి.హెచ్.వి.వి. సత్యనారాయణ, ఉపాధ్యాయులు సూర్యనారాయణ (నానాజీ), రాజమ్మ పూర్వ విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో పీఎంసీ సభ్యులు ఎస్.ఎం. ఆలి, అనురాధ తదితరులు ఉన్నారు.

## పెద్దాపురం డివిజన్ బిసి విద్యుత్ సంఘం కార్యదర్శిగా ఆర్.సతీష్‌బాబు

### – అధ్యక్షునిగా శ్రీనివాసరావు



**పెద్దాపురం, రూరల్ మేజర్‌న్యూస్ :** పెద్దాపురం డివిజన్ బిసి విద్యుత్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగా పి.శ్రీనివాసరావు, కార్యదర్శిగా ఆర్.సతీష్‌బాబు, గౌరవాధ్యక్షులుగా ఎం.వి.రమణ, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా డి.శ్రీనివాస్, ట్రెజరర్‌గా కె.శ్రీనివాస్, అసిస్టెంట్ సెక్రటరీగా బి.రామకృష్ణ, ఉపాధ్యక్షునిగా సిహెచ్.లోవ రాజు, ఎం.రామచంద్రరావు, వి.ఎస్.బి.మూర్తి, జాయింట్ సెక్రటరీగా సుధాకిరణ్, అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీగా వి.ఈశ్వర ప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎ.శ్రీనివాసరావు, పబ్లిసిటి సెక్రటరీగా పి.సుబ్రహ్మణ్యం, డివిజన్ అడ్వైజర్ సభ్యునిగా కె.శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రాష్ట్ర నాయకులు పోలాకి శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటిని జిల్లా అధ్యక్షులు కడలి నాగరాజు, జిల్లా కార్యదర్శి కె.వి.నరసింహరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కె.శివకుమార్, గౌరవాధ్యక్షులు సోమన వెంకటేశ్వరరావు, గుబ్బల కోటేశ్వరరావు, కాకినాడ డివిజన్ అధ్యక్షులు పి.నాగేంద్రకుమార్‌ల ఆధ్వర్యంలో ఈ నూతన కమిటిని ఎన్నుకోవడం జరిగింది. అనంతరం నూతన కమిటిని పలువురు అభినందించినవారిలో ఉన్నారు.

# ట్రస్ట్ సేవలు ప్రశంసనీయం




**కాకినాడ, మేజర్ న్యూస్ :** రెడ్ కాన్వెంట్ స్టూడెంట్స్ 1978 చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సామాజంలో పేద విద్యార్థుల ఉన్నత చదువులకు తన చేతుల మీదుగా 2లక్షల 60 రూపాయల సాయం అందిస్తున్న ట్రస్ట్ సేవ లు ప్రశంసనీయం అని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంక టేశ్వరరావు నానాజీ పేర్కొన్నారు.

కాకినాడ నాగమల్లితోట ఎన్.ఎఫ్.పి.ఎల్.రోడ్లో గల డా. బాదం బాలకృష్ణ క్లినికల్ ల్యాబ్ ప్రాంగణం లోగల రెడ్ కాన్వెంట్ స్టూడెంట్స్ 1978 చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కాలర్ షిప్ల పంపిణీ కార్య క్రమం జరిగింది.కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీకి ట్రస్ట్ ప్రెసిడెంట్ డా?బాదం బాలకృష్ణ సభ్యులు ఘన స్వాగతం పలికారు. తొలుత ముఖ్యఅతిధి పంతం నానాజీకి క్లినికల్ ల్యాబ్ను చూపించి వారు అందిస్తున్న సేవలను వివరించారు. అనంతరం ఏర్పాటైన కార్యక్రమానికి ట్రస్ట్ ప్రెసిడెంట్ డా. బాదం బాలకృష్ణ అధ్యక్షత వహించగా కాకినాడరూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ముఖ్యఅతిధిగా పాల్గొని 18 మంది పేద విద్యార్థులకు స్కాలర్ షిప్లు, ఒకరికి 25 వేల రూపాయల హియరింగ్ ఎయిడ్, పేద మహిళకు కుట్టు మిషన్, పేద విద్యార్థికి సైకిల్ను పంపిణీ చేసారు. కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యఅతిధి పంతం నానాజీని ట్రస్ట్ సభ్యులు సాలువా కప్పి జ్ఞాపికను బహుకరించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పంతం నానాజీ మాట్లాడుతూ పేద విద్యార్థులకు సాయం అందిస్తున్న ట్రస్ట్ సేవలను ప్రశంశించారు. ట్రస్ట్ ప్రెసిడెంట్ డా. బాదం బాలకృష్ణ మాట్లాడుతూ ఇప్పటి వరకు తమ ట్రస్ట్ ద్వారా 75లక్షల రూపాయల తో పలు సామాజీక సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ జగన్నాధరావు, టి.వి.వి.పద్మనాభం, వాడకట్టు సురేష్, పి.అరుణ్కుమార్, ట్రస్ట్ సభ్యులు నగర ప్రముఖులు పాల్గొన్నారు.

## ఎల్.బి.ఎన్. సేవలు అభినందనీయం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడలో లోకల్ బిజినెస్ నెట్వర్కును ప్రారంభించి వారి వ్యాపార అభివృద్ధితోపాటు వారు సంపాదించిన లాభంలో కొంత్త సొమ్ము సామాజిక సేవా కార్యక్రమాలకు వినియోగించేందుకు ముందుకు వచ్చిన ఎల్.బి.ఎన్. సేవలు అభినందనీయం అని లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ మెంటర్ డా. బాదం బాలకృష్ణ పేర్కొన్నారు.

కాకినాడ జగన్నాధపురం సామా పబ్లిక్ స్కూల్లో లోకల్ బిజినెస్ నెట్‌వర్క్ సంస్థ ఆధ్వర్యంలో మెగా బ్లడ్ డోనేషన్ క్యాంపు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన ముఖ్య అతిథి డా. బాదం బాలకృష్ణకు ఎల్.బి.ఎన్. సంస్థ సభ్యులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమాని కి ఎల్.బి.ఎన్. ప్రెసిడెంట్ అంకూర్ సురాన అధ్యక్షత వహించగా లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ మెంటర్ డా. బాదం బాలకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని రిబ్బన్ కత్తిరించి మెగా రక్తదాన శిభిరాన్ని ప్రారంబించారు. కార్యక్రమంలో బాగంగా ఎల్.బి.ఎన్. ప్రెసిడెంట్ అంకూర్ సురాన ముగ్గురు సోదరులు ఎల్.బి.ఎన్. ట్రెజరర్ డా. సిరాజ్ లు రక్తదా నం చేసి ఇతర సభ్యులకు స్ఫూర్తిగా నిలిచారు.

ఈ సందర్భంగా ముఖ్యఅతిథి డా.బాదం బాలకృష్ణ మాట్లాడుతూ యువత అంత ఎల్.బి.ఎన్.ను స్ఫూర్తిగా తీసుకుని సేవా కార్యక్రమాలు చేసేందుకు ముందుకు రావాలన్నారు. ప్రెసిడెంట్ అంకూర్ సురాన మాట్లాడుతూ ఈ మెగా రక్తదాన శిబిరంలో 100 బ్లడ్ ప్యాకెట్ను అందించనున్నట్లు వెల్లడించారు. ఈకార్యక్రమంలో ఎల్.బి.ఎన్. సెక్రటరీ సతీష్ కుమార్. ట్రెజరర్ డా. సిరాజ్, వైస్ ప్రెసెడెంట్ పి.రవితేజ, రోటరీ క్లబ్ ఎలెక్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ట్రస్ట్ హాస్పటల్ ఎం.డి. డా. కళ్యాణ్ చక్రవర్తి రెడ్ క్రాస్ చైర్మన్ వై.డి.రామారావు, మెడికల్ ఆఫీసర్ డా.దుర్గారాజు, ఎల్.బి.ఎన్. సభ్యులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి భూరి విరాళం

### – విశ్రాంతి గదుల నిర్మాణానికి రూ.15 లక్షల విరాళం



**ఆత్రేయపురం, మేజర్‌న్యూస్ :** కోనసీమ తిరుమలగా కోరిన కోర్కెలు తీర్చే దైవంగా విరాజిల్లుతున్న వాడపల్లి వెంకటేశ్వరస్వామి వారి ఆలయం వద్ద నిర్మించనున్న విశ్రాంతి గదుల నిర్మాణానికి విశాఖపట్నం జిల్లా అనకాపల్లికు చెందిన రాయవరపు సూర్య నారాయణ, సత్యవేణి దంపతులు, వీరి కుమారుడు రాయవరపు రాము దంపతులు మరియు వీరి కుటుంబ సభ్యులు రూ.15 లక్షలు విరాళంగా అందించారు.

ఈ సందర్భంగా వారికి ఆలయం మర్యాదలతో స్వాగతం పలికి ఆశీర్వచనం గావించి స్వామివారి చిత్రపటం అందించారు. సందర్భంగా డిప్యూటీ కమిషనర్ భూపతి రాజు వెంకట సత్య కిషోర్ కుమార్ మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం మాస్టర్ ప్లాన్ ప్రకారము అతి త్వరలోనే శాసనసభ్యులు బండారు సత్యానందరావు సూచన మేరకు దేవస్థానం కాటేజెస్ దాతల సహకారంతో విశ్రాంత గదుల నిర్మాణము చేపట్టనున్నట్లు తెలిపారు.

# పంచాయితీలలో మాయాజాలం

### – కార్యదర్శులు బదిలీల్లో లక్షలు చేతులు మారుతున్న వైనం
### – బిఆర్ అంబేద్కర్ కోనసీమలో బరితెగించిన కార్యదర్శులు గ్రేడ్ వన్ పంచాయతీలకు ఇన్చార్జిలుగా గుమాస్తాలు
### – నివ్వెర పోతున్న సర్పంచులు

**కాకినాడ, మేజర్ న్యూస్ ప్రతినిధి :** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా 1072 గ్రామపంచాయతీలున్నాయి. పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా నీతి నిజాయితీ కలిగి పారదర్శక పాలన అందిస్తారు అన్న పేరు సంపాదించిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఉన్నారు. కానీ ఉమ్మడి జిల్లాలోని కాకినాడ, బిఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాల్లో కార్యదర్శుల బదిలీల్లో మాత్రం లక్షలు చేతులు మారుతున్నాయి. కొందరు ఎమ్మెల్యేలు, మంత్రుల వద్ద ఉంటున్న ద్వితీయ శ్రేణి నాయకులు ఈ వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి వాస్తవానికి ఐదు సంవత్సరాలు దాటిన వారిని కచ్చితంగా బదిలీ చేయాలి. అలాగే పరస్పర అంగీకారంతో జీరో సర్వీసు బదిలీలు చేయాల్సి ఉంటుంది. కానీ అమలాపురం పార్లమెంటు పరిధిలో కార్యదర్శుల బదిలీల్లో ఓ అధికారి భారీ ఎత్తున వసూళ్లకు పాల్పడ్డారని అధికార పార్టీ కార్యకర్తలు చెప్తున్నారు. గ్రేడ్ వన్ కార్యదర్శులను గ్రేడ్ 3 పంచాయతీలకు వేసి, మేజర్ పంచాయతీలకు గుమాస్తాలు ,బిల్ కలెక్టర్ల ను ఇన్చార్జిలుగా నియమిస్తున్నారని సర్పంచులు వాపోతున్నారు. దీనిపై ప్రశ్నిస్తే మంత్రులు, ఎమ్మెల్యేలు లేఖలు ఉన్నాయని చెప్తున్నారు. కానీ వాస్తవానికి నిబంధనల ప్రకారం బదిలీలు చేయాలి. డబ్బులు తీసుకుని రికమండేషన్‌లో సాకు చూపి బదిలీ చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఈ విధానం మూడు జిల్లాల్లో ఉన్నప్పటికీ కోనసీమలో అధికంగా ఉందని సర్పంచుల సంఘం ప్రతినిధులు వెల్లడించారు. పిఠాపురం నియోజవర్గంలో బదిలీల విషయంలో ఏ ఒక్కరు జోక్యం చేసుకోలేదు. పూర్తిగా పారదర్శకంగా పవన్ కళ్యాణ్ వ్యవహరించారు. కానీ ఆయన ఏరి కోరి తీసుకున్న పంచాయతీరాజ్ శాఖలో మాత్రం కార్యదర్శులు బదిలీలు ఆయన ఇమేజ్‌ను డామేజ్ చేస్తున్నాయి. కాకినాడ డి ఎల్ పి ఓ పరిధిలో కూడా ఓ కార్యదర్శి ఏళ్ల తరబడి రూరల్‌లోనే పనిచేస్తున్నారు. ఆయనకు ఇప్పటికీ బదిలీ లేదు. ఆయన రూరల్ తప్ప ఎక్కడా పనిచేయలేదు. ఇదే విధానం బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కూడా ఉందని పంచాయతీ రాజ్ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు కూడా వెల్లడించారు. పవన్ కళ్యాణ్ ఉపముఖ్యమంత్రిగా, పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఎమ్మెల్యేల సిఫార్సులేఖలు పెట్టి ముడుపులు వసూలు చేసి అర్హత లేనివారిని ఆదాయం పుష్కలంగా వచ్చే పంచాయితీలకు నియమిస్తూ కొందరు వసూళ్లకు పాల్పడ్డారని పెద్ద ఎత్తున ఆరోపణలు వస్తున్నాయి .

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా పంచాయతీ కార్యదర్శుల బదిలీల్లో జరిగిన అక్రమాలు గుర్తించి పవన్ కళ్యాణ్ పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని సర్పంచులు కోరుతున్నారు. తమ శాఖకు మంత్రిగా పవన్ కళ్యాణ్ వచ్చిన తర్వాత నిధులు వచ్చాయి. ఆయన సొంత డబ్బులు నాలుగు కోట్ల రూపాయలు 400 పంచాయతీలకిచ్చారు .కానీ అధికారులు మాత్రం ముడుపులు తీసుకుని బదిలీలు చేస్తున్నారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రి పారదర్శకతను వీరు అమలు చేయడం లేదని సర్పంచుల సంఘం ఆరోపిస్తోంది. దీంతో ఉప ముఖ్యమంత్రి పరువు బజారున పడేలా కొందరు అధికారులు వ్యవహరిస్తున్న తీరు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో స్పష్టమవుతోంది.దీనిపై మూడు జిల్లాల కలెక్టర్లు స్పందిస్తారా. ఉపముఖ్యమంత్రి జోక్యం చేసుకుంటారా అంటూ సర్పంచ్ లు ప్రశ్నిస్తున్నారు.

## పర్యాటక ప్రాంతాలకు అనుమతి లేదు - సబ్ కలెక్టర్ కల్పశ్రీ



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతాల్లో భారీ వర్షాల కారణంగా పర్యాటక ప్రాంతాలకు ఎట్టి పరిస్థితుల్లో పర్యాటకులను అనుమతించడం జరగదని రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ పేర్కొన్నారు. మారేడుమిల్లి సమీపంలో ఆదివారం జలతరంగిణి వద్ద ప్రమాదం జరిగిన నేపథ్యంలో రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ మాట్లాడుతూ ఏజెన్సీలోని ఎడతెరిపు లేకుండా భారీ వర్షాలు పడుతున్న సందర్భంగా మైదాన ప్రాంతం నుండి వచ్చే పర్యటకులకు పర్యటక ప్రాంతాలను వర్షాలు తగ్గి, వాగులు తగ్గేవరకు ఎట్టి పరిస్థితిలో అనుమతించడం జరగదని ఆమె తెలిపారు. పర్యటక ప్రాంతాలకు వచ్చే పర్యాటకులు ఎప్పటికప్పుడు తిరిగి వెళ్లేవరకు చాలా జాగ్రత్తగా ఉండాలని అదేవిధంగా కాలువలు దాటేటప్పుడు, కాలువలో దిగేటప్పుడు చాలా జాగ్రత్త వహించాలని టూరిస్టులను ఆమె కోరారు. ఈ భారీ వర్షాలకు కాలువలు పొంగుతున్న సందర్భంగా కాలువలపై నడిచి వచ్చే ప్రజలు ఎట్టి పరిస్థితులను కాలువలు దాటవద్దని ఆమె తెలిపారు.

## నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలు




**- నియోజకవర్గ ప్రోగ్రాం ఇంచార్జ్ గోరకపూడి చిన్నయ్యదొర**

**సామర్లకోట, మేజర్ న్యూస్ :** ప్రధాని నరేంద్రమోడీ జన్మదినం పురస్కరించుకుని పెద్దాపురం నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టామని నియోజకవర్గ ప్రోగ్రాం ఇంచార్జ్ గోరకపూడి చిన్నయ్యదొర పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ జన్మదినం పురస్కరించుకుని అక్టోబర్ 2వ తేదీ వరకూ అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని దానిలో భాగంగా 23 వ తేదీ సోమవారం పెద్దాపురం, సామర్లకోట ప్రభుత్వ ఆసుపత్రుల వద్ద వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ శిబిరంలో ఉచితంగా వివిధ రకాల పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడం జరుగుతుందని ప్రతీ ఒక్కరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలని చిన్నయ్యదొర కోరారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో ప్రారంభమైన ఎన్ఎస్ఎస్ డే వేడుకలు







**- నిస్వార్థ సేవకులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు**

**- డాక్టర్ మానికిరెడ్డి సత్యనారాయణ**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం ఆవిర్భావ దినోత్సవ మూడు రోజుల వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు తెలిపారు.

ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవ ప్రారంభోత్సవ వేడుకలు మొదటిరోజు ఘనంగా జరిగాయి. జ్యోతిప్రజ్వలన, ప్రార్థన గీతంతో ప్రారంభమైన ఈ కార్యక్రమానికి సభాధ్యక్షత వహించిన అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు మాట్లాడుతూ ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అన్నారు.

విద్యార్థులు చదువుతోపాటు సేవా కార్యక్రమాల్లోనూ, విద్యా సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ పాల్గొని వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. కళాశాల పరిసరాలలో, దత్తత గ్రామాలలో ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలు నిర్వహిస్తూ వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని, విరివిగా రక్తదాన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కళాశాలలో సేవలందిస్తున్న ఆయా లకు మరియు అటెండర్లకు వస్త్రాలను అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మానికిరెడ్డి హెల్త్ కేర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మానికిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలకు ఒక ప్రత్యేక ప్రాధాన్యత ఉందని, సేవా కార్యక్రమాలు అనగానే ఆదిత్య విద్యార్థులు గుర్తుకొ స్తారని, విద్యార్థులు చదువుతోపాటు సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం అవ్వడం చాలా ఆనందంగా ఉందని అన్నారు.

ఆదిత్య విద్యార్థులు చేసే సేవా కార్యక్రమాలు ఆదర్శనీయమని తెలిపారు. నిస్వార్థ సేవకులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అని అన్నారు. సందర్భంగా తమ ట్రస్ట్ తరపున మాజీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ దివాకర్‌కు, కళాశాల క్యాంపస్ ఇన్ చార్జర్ మూర్తికి స్వామి వివేకానంద సేవా పురస్కారాలను అందించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.

ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ, ఆటల పోటీల్లో విజేతలకు డాక్టర్ మానికిరెడ్డి సత్యనారాయణ బహుమతులు అందజేశారు. అనంతరం ఎన్ఎస్ఎస్ పిఓ తేజేశ్వరరావు మాట్లాడుతూ రెండవ రోజు సోమవారం నాడు రక్తదాన శిబిరాన్ని, మూడో రోజు మొక్కలు నాటే కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు టి తేజేశ్వరరావు, మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు స్వామి, సందీప్, రాకేష్, కుశల్, నితీష్, బిందు, స్వరూప్, కళ్యాణ్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం

**- ముఖ్య అతిధిగా పాల్గొననున్న ఎమ్మెల్యే రాజప్ప**



**పెద్దాపురం, మేజర్‌న్యూస్ :** పెద్దాపురం పురపాలక సంఘ పరిధిలో స్థానిక 18, 19 వార్డులకు సంబంధించి, ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం స్థానిక గౌరీకోనేరు వద్ద గల ముప్పన రామారావు కళ్యాణ మండపంలో ఉదయం 10 గంటలకు నిర్వహించబడునని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్పతో పాటు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, పెద్దాపురం మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబురాజు, మున్సిపల్ ఛైర్‌పర్సన్, వైస్‌ఛైర్మన్లు, కౌన్సిలర్లు, కూటమి నాయకులు పాల్గొననున్నారని మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి తెలిపారు. అనంతరం స్వచ్ఛత హీ కార్యక్రమంలో భాగంగా పురపాలక సంఘంలో శానిటేషన్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న శానిటరీ సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు స్థానిక ప్రభుత్వాసుపత్రి నందు మెడికల్ క్యాంప్ నిర్వహించబడునని, ముఖ్య అతిధిగా పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప పాల్గొననున్నారని కమీషనర్ తెలిపారు.

## గాంధీ సెంటర్ గణనాధుడు తల్లి గంగమ్మ ఒడిలో

**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన రాజవొమ్మంగి



గాంధీ సెంటర్ లో వినాయక ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన గణేశుడు 15 రోజులపాటు భక్తులు చ్చే పూజలు అందుకని 16వ రోజు ఆదివారం నాడు భక్తులు తల్లి గంగమ్మ ఒడికి చేర్చారు. గ్రామపుర వీదుల్లో బాజా భజంత్రిలుతో డప్పు వాయిద్యాలు చిన్నారుల సంస్కృతిక నృత్యాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. బాణసంచాల పేలుళ్ళు, ఆకాశాన్ని అంటుతున్న తారాజువలు, డీజే సౌండ్ల నేపథ్యంలో భక్తులు ఆనంద కోలాహలంతో స్వామివారి ఊరేగింపు వట్టిగడ్డ కాలువ వరకు సాగింది. స్థానిక శాంతినగర్ కల్వర్ట్ బ్రిడ్జి వద్ద కాలువ నీటిలో గణనాధుని నిమజ్జనం చేశారు. నాయకులు గొల్లపూడి పెద్దిరాజు, సిహెచ్ అప్పారావు, కుసరాజు, మోహన్ కుమార్, సావిత్రి, దేవర దేవి, శాంతి కుమారి తదితరులు ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో భక్తులు,మహిళా భక్తులు, చిన్నారులు ఉన్నారు. స్థానిక సిఐ ఎన్.సన్యాసి నాయుడు ఆధ్వర్యంలో ఎస్ఐ ఈ.ఎల్.నరసింహ మూర్తి నేతృత్వంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండాపోలీసులువిధులు నిర్వహించారు.

## ఖరీఫ్ ధాన్యం కొనుగోలు ఏర్పాట్లు పూర్తి చేయాలి..

**జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి**

**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు వేగవంతంగా ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత శాఖ అధికారులు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుపై సంబంధిత శాఖల అధికారులతో క్షేత్రస్థాయిలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్‌రెడ్డి ఆదివారం పరిశీలించారు. ఈసందర్భంగా మండలంలో చిన్న తాడేపల్లి, కృష్ణయ్య పాలెం, పడాల గ్రామాలలో పర్యటించి సంబంధిత శాఖల అధికారులు, రైతులతో కలసి వరి పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడారు. రైతులు వద్ద నుండి ధాన్యము కొనుగోలుకు ఏటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ చెప్పారు. అనంతరం పడాల అగ్రికల్చర్ మార్కెట్ యార్డును సందర్శించి తేమ శాతాన్ని లెక్కించే పరికరాలను తనిఖీ చేసి వాటి పనితీరును పరిశీలించారు. మిషన్లు ఏమైనా పాడయినవి ఉంటే సరి చేయించి ఇంకా కావలసినవి సిద్ధం చేయాలని సంబంధితశాఖ అధికారులు ఆదేశించారు. వారం రోజులు ముందుగా మిల్లర్ల నుండి గన్ని బ్యాగులను సేకరించి సచివాలయాల్లో భద్రపరచాలని చెప్పారు. చిరిగిన గోనె సంచులు వేరు చేసి కుట్టించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి అధికారులుకు సూచించారు. ఈ కార్యక్రమంలోజిల్లా వ్యవసాయశాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, సివిల్ సప్లై డిఎం టి.శివరామ ప్రసాద్, జిల్లా పౌరసరఫరాల అధికారి సరోజ, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు పి.మురళీకృష్ణ, తాహసిల్దార్ సునీల్ కుమార్, వ్యవసాయ శాఖ అధికారి ఆర్ఎస్ ప్రసాద్, సిఎస్‌డిటి, కోపరేటివ్ అధికారులు, వీఆర్వోలు, విఏఓలు, రైతులు, తదితరులు ఉన్నారు.

## జిల్లా పరిషత్ ఉద్యోగులకు బదిలీల ఉత్తర్వులు అందజేత

**ఏలూరు, మేజర్‌న్యూస్:** ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ ఆదివారం జిల్లా పరిషత్ యాజమాన్యంలో పని చేస్తున్న ఉద్యోగులకు బదిలీ ఉత్తర్వులు అందజేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గత నెల 17న ఉద్యోగుల బదిలీలపై నిషేధాన్ని ఎత్తివేసినందున, ఈ బదిలీలు చేపట్టారు . ఈ బదిలీలలో జిల్లా పరిషత్ యాజమాన్యంలోని అన్ని కేడర్లలో 429 మందిని బదిలీ చేయడం జరిగింది. ఈ మేరకు, బదిలీ ఆదేశాలు సంబంధిత ఉద్యోగులకు అందజేయబడ్డాయి. సందర్భంగా పద్మశ్రీ ప్రసాద్ మాట్లాడుతూ, ఈ బదిలీలు ఉద్యోగుల పనితీరు మెరుగుపరచడానికి, సేవల నాణ్యతను పెంచడానికి చేపట్టిన చర్య అని తెలిపారు. ఈ బదిలీలు ఉద్యోగుల వ్యక్తిగత అభ్యర్థనలను, వారి కుటుంబ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని, సమన్వయం చేయబడ్డాయి. ఉద్యోగులు తమ కొత్త స్థానాల్లో సమర్థవంతంగా పనిచేసి, ప్రజలకు మెరుగైన సేవలు అందించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఆమె ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉద్యోగులు, తమకు అందించిన సహకారం, మార్గదర్శకత్వానికి ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్.పి.ముఖ్యకార్యనిర్వాహణ అధికారి కె.యస్.యస్.సుబ్బారావు,ఉపముఖ్యకార్యనిర్వాహణఅధికారి యస్.నిర్మలా జ్యోతి, జిల్లా పరిషత్ పరిపాలనాధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డాక్టర్‌పై ఎంఎల్ఏ నానాజీ దాడి ఘటన దురదృష్టకరం

**- దోషులను కఠినంగా శిక్షించాలి**

**- సామాజిక న్యాయ సాధన సమితి డిమాండ్**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** విధుల్లో ఉన్న రంగరాయ మెడికల్ కాలేజీ డాక్టర్ ఉమామహేశ్వరరావు పై కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, ఆయన అనుచరులు దాడి చేయడం అవమానపరచడం దురదృష్టకరమని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా జిల్లా యంత్రాంగం కఠిన చర్యలు తీసుకోవాలని సామాజిక న్యాయ సాధన సమితి డిమాండ్ చేసింది. ఈ సంస్థ అధ్యక్షులు డాక్టర్ భానుమతి, ప్రధాన కార్యదర్శి నవీన్ రాజ్, అసోసియేట్ ప్రెసిడెంట్ డాక్టర్ మోకా పవన్ కుమార్, ముఖ్య సలహాదారులు అడ్వకేట్ జవహర్ అలీ, అయితాబత్తుల రామేశ్వరరావు లు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు ఒక ప్రకటన విడుదల చేస్తూ ఎమ్మెల్యే పంతం

# విహారయాత్రలో విషాదం!

**- 'జల తరంగిణి'లో కొట్టుకు పోయిన వైద్య విద్యార్థులు - ఐదుగురు గల్లంతు : ఒకరు క్షేమం**

**- భారీ వర్షాలకు పొంగుతున్న వాగులు, జలపాతాలు - విద్యార్థుల ఆచూకీ కోసం గాలింపు**





**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** మారేడుమిల్లి సమీపంలోని జల తరంగిణి జలపాతంలో ఐదుగురు మెడికల్ కాలేజీ విద్యార్థులు ఆదివారం కొట్టుకుపోయిన విషాద సంఘటన జరిగింది. ఏజెన్సీ ప్రాంతంలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కొండవాగులు, జలపాతాలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. అయితే పర్యాటక ప్రాంతాల్లో ఆనందంగా గడపడానికి వచ్చిన పర్యాటకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. మారేడుమిల్లి జలతరంగిణి జలపాతం వద్ద ఆదివారం విషాద సంఘటనతో పలువురు దిగ్భ్రాంతికి గురయ్యారు. భారీ వర్షానికి జలతరంగిణి జలపాతం ఒక్కసారిగా పొంగడంతో ఈ ప్రమాదం జరిగింది. జల ప్రవాహం ఉధృతిలో ఐదుగురు మెడికల్ కాలేజీ విద్యార్థులు కొట్టుకుపోయారు. కాగా కాజ్ వే వద్ద చిక్కుకుని ఒక విద్యార్థిని క్షేమంగా ప్రాణాలతో బయటపడ్డారు. ఇంకా నలుగురు గల్లంతై వారి ఆచూకీ తెలియడంలేదు. ఏలూరు ఆశ్రమ మెడికల్ కాలేజీకి చెందిన విద్యార్థులు ఆదివారం మారేడుమిల్లి పిక్నిక్ కు వచ్చి ప్రమాదంలో చిక్కుకున్నారు. జలతరంగిణి వద్ద వైద్య విద్యార్థులు స్నానానికి వెళ్లి జలపాతం ఉధృత ప్రవాహానికి కొట్టుకుపోయినట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. భారీ వర్షానికి కొండ మీద నుండి ఒక్కసారిగా ప్రవాహం ఉధృతంగా పొంగడంతో జలతరంగణి వద్ద ప్రమాదాన్ని ఎవరూ ముందుగా ఊహించలేకపోయారు. అప్పుడే జలతరంగణి లోకి దిగిన విద్యార్థులు వరద ఉధృతికి కొట్టుకు పోయారు. మారేడుమిల్లి పోలీసులు ఆధ్వర్యంలో గల్లంతైన విద్యార్థులు ఆచూకీ కోసం గాలిస్తున్నారు. పూర్తి వివరాలు అందాల్సి ఉంది.

## పి.బి.దేవం సమితి ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాలు



సామర్లకోట, మేజర్‌న్యూస్ : సామర్లకోట మండలం పెదబ్రహ్మదేవం గ్రామంలో శ్రీ శారదా రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించే 65 వ వార్షిక శరన్నవరాత్రి ఉత్సవాలు ది.03-10-2024 గురువారం నుండి ది. 12-10-2024 శనివారం వరకు జరుగుతాయని సమితిఅధ్యక్షుడు తోటకూరగంగాధర్ తెలియజేశారు. దీనికి సంబంధించిన కరపత్రాలను సమితి సభ్యుల ఆధ్వర్యంలో విడుదలచేశారు. ది. 29-9-2024 ఆదివారం ఉదయం. గం.9-12 ని.లకు పందిరి రాట ముహూర్తం తో అంకురార్పణ జరుగుతుందని, ది.3-10-2024 గురువారం ఉదయం గం. 8-58 ని.లకు కలశ స్థాపన, ది.8-10-2024 మంగళ వారం ఉదయం గం. 8-00 లకు విద్యార్థులచే సామూహిక సరస్వతీ పూజ, ది. 10-10-2024 గురువారం ఉదయం గం.5-00 లకు మహిళలచే సామూహిక అష్టలక్ష్మీ పూజ,12-10-2024 విజయ దశమి పూర్ణాహుతి, అన్న సమారాధన జరుగుతుందని,ప్రతీ రోజూ ఉదయం ఏకవార రుద్రాభిషేకాలు,రాత్రి లలితా సహస్ర నామాలతో కుంకుమ పూజలు,నీరాజనం మంత్రపుష్పం,అరత్రికం,భజనలు, తదితర కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఈ సమావేశంలో సమితి కార్యదర్శి వింజమూరివిశ్వనాథ్,సభ్యులునువ్వుల వెంకట్రాజు, టి.వి.వి.సత్యనారాయణ, సూర్య చంద్రరావు, టి.సాంబ శివరావు, ఆచంట సత్యనారాయణ, తోటకూర రాంబాబు, మావుల్ల మచరరావు తదితరులు పాల్గొన్నారు.

## గురజాడ లాంటి మహనీయుల బాటలో పయనించాలి

**- లలితా ఇండ్రస్టీస్ ఎండి మట్టే ఆదిశంకర్**



పెద్దాపురం, మేజర్‌న్యూస్ : గురజాడ అప్పారావు లాంటి మహనీయులు చూపిన బాటలో మనమందరం పయనించాలని లలితా ఇండస్ట్రీస్ ఎంటర్‌ప్రైజెస్ ప్రై.లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మట్టే ఆదిశంకర్ అన్నారు. పెద్దాపురం చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గౌరవాధ్యక్షులు బుద్దా శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన గురజాడ దేశభక్తి చిత్రలేఖనం పోటీల విజేతలకు ఆయన బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆదిశంకర్ మాట్లాడుతూ తల్లితండ్రులు, గురువులు విద్యార్ధులను తీర్చి దిద్దడంలో మంచి చొరవ చూపుతున్నారని, మహనీయుల జీవిత విశేషాలు గురించి తెలుసుకోవడానికి ఇటువంటి పోటీలు ఉపయోగపడతాయని తెలిపారు. ఎవరో ఒక మహానాయకుడిని ఆదర్శంగా తీసుకుని, అతని జీవితాన్ని తెలుసుకోవడం ద్వారా సరైన మార్గంలో మనం నడవడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. గురజాడ అప్పారావు వ్రాసిన దేశభక్తి గీతం నేటికి మనందరికి వర్తిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సంజయ్‌రాణి, కాలీగ్రాఫ్ టీచర్ మహాలక్ష్మీ, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.ఎస్.సి.మూర్తి, ప్రజానాట్యమండలి కార్యదర్శి రొంగల వీర్రాజు, గడిగట్ల సత్తిబాబు, దేవత రాజేష్‌కుమార్, కూనిరెడ్డి అరుణ, రొంగల అరుణ్, డి.కృష్ణ, నవీన్, నాని, మణికంఠ, తదితరులు పాల్గొన్నారు.

## హేతువాది, అభ్యుదయ కవి గురజాడ అప్పారావు

**ఏలూరు, మేజర్‌న్యూస్ :** ప్రముఖ తెలుగు రచయిత గురజాడ అప్పారావు గొప్ప సంఘసంస్కర్త, సాహితీకారుడు, హేతువాది, అభ్యుదయ కవి అని%ం% ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐ డబ్ల్యు) ఏలూరు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వరక శ్యామల, మన్నవ యామిని కొనియాడారు. ఏలూరులో వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ బాలికల వసతి గృహం నందు గురజాడ అప్పారావు 162వ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో సదస్సును ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సదస్సులో వరక శ్యామల, మన్నవ యామిని మాట్లా డుతూ గురజాడ తన కవిత,రచనల ద్వారా సాంఘిక పరివర్తనకు ప్రయత్నించిన మహాకవి అన్నారు. తెలుగు సాహిత్యాన్ని సుసం పన్నం చేసిన గొప్ప సాహితీకారులలో ఒకరన్నారు. హేతువాది 19వ శతాబ్దంలో 20వ శతాబ్ది మొదటి దశకంలో అతడు చేసిన రచనలు ఈనాటికీ ప్రజల మన్నలను పొందుతున్నాయని తెలిపారు. ప్రజలందరికీ అర్ధమయ్యే వాడుక భాషలో రచనలు చేశారన్నారు. తెలుగు సాహిత్యంలో వాడుక భాష ఒరవడికి కృషిచేసిన వారిలో ముఖ్యుడన్నారు.'దేశమును ప్రేమించుమన్నా మంచి అన్నది పెంచుమన్నా' అంటూ తెలుగు వారు గర్వించదగిన గొప్ప దేశభక్తి గేయం రచించారని కొనియాడారు. నేటి విద్యార్థులందరూ నిరంతరం చెప్పగలిగేలా ఆ గేయాన్ని నేర్చుకోవాలని సూచించారు.

## కూటమి ప్రభుత్వంలో 100 రోజుల్లో రాష్ట్రంలో ఎన్నో మార్పులు

**ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్**

**మొగల్తూరు,మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన 100 రోజుల్లో ప్రజలకు ఉపయోగపడే ఎన్నో మార్పులు తీసుకురాగలిగామని ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అన్నారు. ఆదివారంమండలంలోనిపేరుపాలెంనార్త్ గ్రామంలో "ఇది మంచి ప్రభుత్వం"అనే కార్యక్రమం నిర్వహించ బడింది. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన ఈ 100 రోజుల్లో నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతు మెగా డీఎస్సీ తో 16,437 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేపటడం, పేదలకోసం రాష్ట్ర వ్యాప్తంగా కేవలం రూ.5 లతోనే ఆకలి తీర్చే అన్న క్యాంటెన్లను ప్రారంభించడం,ప్రజలకు నిద్ర లేకుండా చేసిన ల్యాండ్ టైటిలింగ్ ఆక్ట్ ను రద్దు చేసి ప్రజల ఆస్తులు భద్రత కలిపించడం,ప్రతి నెల ఒకటో తరికునే ఉద్యోగులకు జీతాలు,రూ.16774.47 కోట్ల ధాన్యం కొనుగోలు బకాయిలను చెల్లించి అన్నదాతలను ఆదుకోవడం తదితర మార్పులు తీసుకు వచ్చామని ఎమ్మెల్యే అన్నారు. విజయవాడ నగరం వరదలతో ముంచెత్తితే 10 రోజులు పాటు బసులో ఉండి నిద్రాహారాలు మాని ప్రజలను ఓతండ్రిలా ముఖ్యమంత్రి చంద్ర బాబు కాపాడారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వా హక కార్యదర్శి కొవ్వలి యతిరాజ మోహన్ నాయుడు, గుండబత్తుల బాబీ,,కటికల చంద్రరావు,ఇనుకొండ నగేష్, చాల్ల సూర్యరావు,కొట్టు రాము, తదితరులు పాల్గొన్నారు.

## నేడు జిల్లావ్యాప్తంగా ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం

**ఏలూరు,మేజర్‌న్యూస్:** జిల్లా కలక్టరు ఆదేశముల ప్రకారము, ఏలూరు జిల్లా కలెక్టరు కార్యాలయములో గోదావరి సమావేశ మందిరం నందు ఈనెల 23వ తేదీ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ కార్యక్రమం జరుగుతుంది. జిల్లాలోని అన్ని డివిజనల్ కార్యాలయములు, మండల కార్యాలయములు మునిసిపల్ కార్యాలయములలో కూడా ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ కార్యక్రమము ఉ.గం.10:00ని.ల నుండి యధావిధిగా నిర్వహించబడునని డిఆర్ఓ ఒక ప్రకటనలో తెలిపారు.